People's voice
# అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 15 సంచిక : 28 | మంగళవారం 29, అక్టోబర్ 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00









## నా గురువు, నా మెంటార్,
# నా స్ఫూర్తిదాత

- అమితాబ్ బచ్చన్‌పై చిరంజీవి పొగడ్తలు
- చిరంజీవికి అక్కినేని పురస్కారం అందచేత
- అమితాబ్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం

8లో

# సీఎం సెక్యూరిటీలో కీలక మార్పులు..



## ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో..

**హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర స్పెషల్ పోలీసులు నిరసనలు చేస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బెటాలియన్ పోలీసుల నిరసనలు, ధర్నాలతో హోరెత్తిస్తుండడంతో ఇంటెలిజెన్స్ పోలీసులు అలర్ట్ అయ్యారు. ఇంటెలిజెన్స్ హెచ్చరికల నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి సెక్యూరిటీలో ఉన్నతాధికారులు కీలక మార్పులు చేశారు. ముఖ్యమంత్రి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. సమస్యలు పరిష్కరించాలంటూ టీజీఎస్పీ పోలీసులు కుటుంబసభ్యులతో కలిసి పెద్దఎత్తున నిరసనలు చేస్తున్న సంగతి తెలిసిందే. దీంతో నిరసనలు చేస్తూ నిబంధలకు విరుద్ధంగా వ్యవహరించారంటూ క్రమశిక్షణా చర్యల పేరుతో 39 మంది హెడ్‌కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్లను శనివారం నాడు పోలీస్ ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు. ఆదివారం నాడు ఏఆర్ ఎస్సై, మరో హెడ్ కానిస్టేబుల్ సహా ఏకంగా 10 మందిని ఉద్యోగాల నుంచి శాశ్వతంగా తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ వీరి ఆందోళనలు మాత్రం ఆగడం లేదు. తమకు వెట్టిచాకిరీ నుంచి విముక్తి కల్పించాలని బెటాలియన్ పోలీసులు ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నేపథ్యంలోనే సీఎం రేవంత్ రెడ్డి నివాసం వద్ద ఆర్మ్‌డ్ రిజర్వ్ పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ ఏడాది జనవరిలోనూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రతా సిబ్బందిని మార్చివేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



# మంత్రి పొంగులేటికి సిఎం రేవంత్ శుభాకాంక్షలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి పుట్టినరోజు శుభాకాంక్షలు సీఎం తెలిపారు. అలాగే పలువురు మంత్రులు, తోటి ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు శభాకాంక్షలు తెలిపారు.

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఇద్దరూ కలిసి సోమవారం గుజరాత్‌లోని వడోదరలో టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు ఇద్దరూ కలిసి రోడ్ షో నిర్వహించారు. కాగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు చెందిన ఈ ఫెసిలిటీని సైనిక విమానాల తయారీ కోసం ఉపయోగిస్తారు.




వార్త 2లో

# టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ



# రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి


- జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ
- విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి
- తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్
- కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు

వార్త 2లో

## రేవంత్ పాలనలో
# రోడ్డెక్కనిది ఎవరు

- 11 నెలల పాలనలో అన్నీ మోసలే
- నిరుద్యోగులకు భృతి లేదు..నియామకాలు లేవు
- ఫీజు రియంబర్స్‌మెంట్..రైతు భరోసా ఏమైంది
- ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది
- రేవంత్ పాలనపై హరీష్ రావు మండిపాటు

2



# 13 మంది ఐఏఎస్ అధికారుల బదిలీ

**హైదరాబాద్: అక్షిత ప్రతినిధి :**



ఐఅండ్ పిఆర్ స్పెషల్ కమీషనర్ డా. ఎస్ హరీష్

తెలంగాణలో 13 మంది ఐఏఎస్లను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రంగారెడ్డి కలెక్టర్గా నారాయణరెడ్డి, నల్గొండ జిల్లా కలెక్టర్‌గా త్రిపాఠి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్గా హనుమంతరావు నియమితులయ్యారు.

బదిలీ అయిన ఐఏఎస్లు–

హరీశ్కు విపత్తు నిర్వహణశాఖ సంయుక్త కార్యదర్శిగా అదనపు బాధ్యతలు

వినయ్కృష్ణారెడ్డి – ఆర్ అండ్ ఆర్ భూసేకరణ కమిషనర్

వాణిజ్య పన్నులశాఖ అదనపు కమిషనర్గా నిఖిల్ చక్రవర్తికి అదనపు బాధ్యతలు

కె. చంద్రశేఖర్రెడ్డి–డెయిరీ కార్పొరేషన్ ఎండీ

ఎస్. దిలీప్కుమార్ – నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్

టి.కె.శ్రీదేవి –పురపాలక శాఖ డైరెక్టర్

మంద మకరందు – సీసీఎల్ఏ ప్రాజెక్టు డైరెక్టర్

జెడ్.కె. హనుమంతులు – పర్యాటకశాఖ డైరెక్టర్

దేవాదాయశాఖ సంచాలకులుగా జెడ్.కె. హనుమంతులకు అదనపు బాధ్యతలు–

శశాంక– రాష్ట్ర ప్రాధామ్య ప్రాజెక్టుల కమిషనర్

ఎస్.హరీశ్ – ఐ అండ్ పీఆర్ ప్రత్యేక కమిషనర్

# బుచ్చమ్మది.. ప్రభుత్వం చేసిన హత్యే : కేటీఆర్

**హైదరాబాద్ : అక్షిత ప్రతినిధి :**

బుచ్చమ్మది కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. హైడ్రా కూల్చివేతల భయంతో కూకట్‌పల్లి యాదవ బస్తీలో గుర్రంపల్లి బుచ్చమ్మ అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. బుచ్చమ్మ కుటుంబాన్ని ఇవాళ కేటీఆర్ పరామర్శించా రు. ఆమె కుటుంబానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ నేత కేటీఆర్ భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్ కీలక కామెంట్స్ చేశారు. ఇది ఆత్మహత్య కాదు.. రేవంత్ సర్కార్ చేసిన హత్య అంటూ మండిపడ్డారు."అర్థం, పర్థం లేకుండా ఆనాలోచితంగా గుడ్డెద్దు చేలో పడినట్లు ఇష్టమొచ్చినట్లు కూకట్ పల్లిలోని నల్ల చెరువు వద్ద కూల్చివేతలు చేశారు. హైడ్రా అనే బ్లాక్ మెయిల్ సంస్థను పేదల మీదకు ఉసిగొల్పినోటీసులు ఇవ్వకుండానే మీ ఇళ్లు కూలగొడుతామంటూ భయానక వాతావారణం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించింది. పిల్లలు పుస్తకాలను తీసుకుంటామంటే కూడా తీసుకోనివ్వకుండా పేదల ఇళ్లు కూలగొడుతున్నారు. ఎక్కడ నా ఇల్లు కూలగొడుతారేమోనని బుచ్చమ్మ అనే మహిళ మూడు రోజులుగా ఆందోళన చెంది ఆత్మహత్య చేసుకున్నారు. వాళ్లకు టుంబాన్ని చూస్తే బాధనిపిస్తోంది. ఎంతో కష్ట పడి మా బిడ్డలకు ఉపయోగపడతదని ఇళ్లు కట్టామని బుచ్చమ్మ కుటుంబ సభ్యులు చెబు తున్నారు.



# సచివాలయం వద్ద 144 సెక్షన్ అమలు




**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సచివాలయపరిధిలో ఆంక్షలు విధించారు. ముట్టడి చర్యలతో అప్రమత్తమైన ప్రభుత్వం ఆంక్షలు విధించింది. సచివాలయ భద్రతా సిబ్బందికి చీఫ్ సెక్యూరిటీ ఆఫీసర్ (సీఎస్‌వో) పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సచివాలయం చుట్టూ 2 కి.మీ వరకు 144 సెక్షన్ అమల్లో ఉందన్నారు. సిబ్బంది కదలికలు, సోషల్ మీడియాపై నిఘా ఉందన్నారు. పోలీసు అధికారులపై రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వాట్సప్ గ్రూపుల నుంచి ఎగ్జిట్ కావాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రభుత్వం, పోలీసు శాఖకు వ్యతిరేకంగా ఎలాంటి పోస్టులు షేర్, లైక్ చేయొద్దన్నారు. తప్పు జరిగితే వెంటనే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# రాజ్‌పాకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రుజువులు

బామ్మర్ది తప్పు చేస్తే వెనకేసుకు వస్తారా
జన్వాడ ఫామ్‌హౌస్ వ్యవహారంపై కెటిఆర్ సమాధానం ఇవ్వాలి

వార్త 2లో

# టాటా-ఎయిర్‌బస్‌ను ప్రారంభించిన ప్రధాని మోదీ

## స్పెయిన్ ప్రధానితో రోడ్ షో

## లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీ

**గాంధీనగర్, అక్షిత ప్రతినిధి :**

భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పెయిన్ ప్రధాని పెడ్రో శాంచెజ్ ఇద్దరూ కలిసి సోమవారం గుజరాత్‌లోని వడోదరలో టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముందు ఇద్దరూ కలిసి రోడ్ షో నిర్వహించారు. ఈ రోజు (సోమవారం) ఇరుదేశాధి నేతలు చారిత్రాత్మకమైన లక్ష్మీ విలాస్ ప్యాలెస్‌లో ద్వైపాక్షిక భేటీలో పాల్గొననున్నారు. కాగా టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్‌కు చెందిన ఈ ఫెసిలిటీని సైనిక విమానాల తయారీ కోసం ఉపయోగిస్తారు. మన దేశంలో మొట్టమొదటి ప్రైవేటురంగ ఫైనల్ అసెంబ్లీ లైన్ ఇదే కావడం గమనార్హం. ఒప్పందంలో భాగంగా ఈ ఫెసిలిటీలో మొత్తం 40 విమానాలను తయారు చేస్తారు. ఏవియేషన్ దిగ్గజ కంపెనీ 'ఎయిర్‌బస్' నేరుగా 16 విమానాలను భారత్‌కు అందించనుంది. టాటా-ఎయిర్‌బస్ ఎయిర్‌క్రాఫ్ట్ ఫెసిలిటీ ప్రారంభంపై కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటన విడుదల చేసింది. సైనిక విమానాల తయారీ కోసం భారతదేశంలో ఏర్పాటు చేసిన మొట్టమొదటి ప్రైవేట్ రంగ ప్లాంట్ ఇదేనని తెలిపింది. "టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లిమిటెడ్ భారత్‌లో 40 విమానాలను తయారు చేసే బాధ్యతలు తీసుకుంటుంది. ఈ ఫెసిలిటీ దేశంలోనే తొలి ప్రైవేట్ సెక్టార్ ఫైనల్ అసెంబ్లీ లైన్‌గా నిలిచింది. తయారీ నుంచి అమరిక వరకు సమస్థ వ్యవస్థ ఇక్కడే ఉంటుంది. విమానాలను టెస్టింగ్ చేయడం నుంచి డెలివరీకి అవసరమైన అర్హత ప్రమాణాలను కూడా ఇక్కడే నిర్వహిస్తారు" అని పేర్కొంది. కాగా టాటా కంపెనీలతోపాటు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, భారత్ డైనమిక్స్ లిమిటెడ్ వంటి ప్రముఖ ప్రభుత్వ కంపెనీలతో పాటు ప్రైవేట్ రంగానికి చెందిన సూక్ష్మ, చిన్న, మధ్యతరహా కంపెనీలు కూడా తమ సహకారాన్ని అందించనున్నాయి. కాగా వడోదరలో ఏర్పాటు చేసిన ఫైనల్ అసెంబ్లీ లైన్‌కు అక్టోబర్ 2022లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శంకు స్థాపన చేశారు. నిర్మాణం పూర్తయ్యి అందుబాటులోకి రావడంతో ఇవాళ ప్రారంభించారు.

# ఆగని బెటాలియన్ పోలీసుల నిరసన

## సచివాలయముట్టడికి యత్నం

## పలువురిని అరెస్ట్ చేసిన పోలీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రమంతటా ఒకే పోలీస్ విధానం అమలు చేయాలంటూ నిరసన తెలుపుతున్న టీజీఎస్పీ కానిస్టేబుళ్లను సచివాలయ ముట్టడికి యత్నించారు. రాష్ట్ర నలుమూలల నుంచి నగరానికి వచ్చిన బెటాలియన్ కానిస్టేబుళ్లు సోమవారం ఉదయం సచివాలయం వద్దకు బయలుదేరారు. శాంతియుతంగా నిరసన తెలుపుతూ వస్తున్న వారిని ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా బెటాలియన్ కానిస్టేబుళ్లు తమ ఆవేదనను వెళ్లగక్కారు. సీఎం రేవంత్ రెడ్డి, డీజీపీ జితేందర్ తమను పిలిచి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు రేవంత్ రెడ్డే ఏక్ పోలీస్‌చేస్తానని వందసార్లు చెప్పాడని ఓ బెటాలియన్ కానిస్టేబుల్ గుర్తుచేశారు. కానీ ఇప్పుడు తమను కనీసం కలవడం లేదని అన్నారు. ఒక రివ్యూ మీటింగ్ పెట్టి మా సమస్యను తీర్చే సమయం కూడా లేదా అని ఆవేదన వ్యక్తం చేశారు. పాలన చేతగాక అన్ని వ్యవస్థలను నాశనం చేస్తూ.. న్యాయం చేయాలని అడిగిన వారిని అరెస్టులు చేయించడమేనా ప్రజా పాలన అని నిలదీశారు. తమ సమస్యలను తీర్చాలని బెటాలియన్ కానిస్టేబుళ్లు, వారి కుటుంబసభ్యులు కొద్దిరోజులుగా చేస్తున్న ఆందోళనలు రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తున్నాయి. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలోనే శనివారం భార్యాపిల్లలతో రో÷-డడెక్కిన కానిస్టేబుళ్లపై తెలంగాణ పోలీసు శాఖ క్రమశిక్షణా చర్యల్లో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బెటాలియన్లలో ఒకే రోజు 39 మందిని సస్పెన్షన్ చేస్తూ అర్ధరాత్రి వేళ ఉత్తర్వులు ఇచ్చింది. తమ సహోద్యోగులు సస్పెన్షన్ గురికావడంతో వారికి బెటాలియన్ కానిస్టేబుళ్లంతా బాసటగా నిలిచారు. ఆదివారం సెలవు రోజు అయినప్పటికీ సస్పెన్షన్‌ను వెనక్కి తీసుకోవాలని బెటాలియన్ల ముట్టడి చేపట్టారు. గంటలకొద్దీ బెటాలియన్ ముఖద్వారం వద్ద నిరసన చేపట్టినా.. కమాండెంట్ పట్టించుకోకపోవడంతో పట్టరాని కోపంతో రో÷-డడెక్కారు. అనంతరం రాత్రి వేళ కొవ్వొత్తులతో నిరసన ప్రదర్శన చేపట్టారు. అయినప్పటికీ సర్కారులో చలనం రాకపోవడంతో ఉద్యమ కార్యాచరణ ప్రకారం సోమవారం సచివాలయ ముట్టడికి పిలుపునిచ్చారు. బెటాలియన్ కానిస్టేబుళ్లు సెక్రటేరియట్ ముట్టడికి పిలుపునివ్వడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. సెక్రటేరియట్ వద్ద భద్రత కట్టుదిట్టం చేశారు. సచివాలయం చుట్టూ భారీగా పోలీసులను మోహరించారు. పరిపాలన సౌధం చుట్టూ 163 సెక్షన్ విధించారు. సెక్రటేరియట్ పార్కింగ్ గ్రౌండ్‌లో సుమారు 200 మంది సిబ్బందిని మోహరించారు. ఎన్టీఆర్ స్టేడియం వద్ద పోలీసు వాహనాలు, సిబ్బందిని సిద్ధంగా ఉంచారు. కాగా, వీడియోలు తీయడానికి మీడియాకు అనుమతి లేదని పోలీసులు చెబుతున్నారు.

# రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన

## డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖలో ప్రక్షాళన ప్రారంభమైంది. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పుట్టిన రోజు నాడే అక్టోబర్ 28న 70 అధికారులను బదిలీ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.తెలంగాణలో డిప్యూటీ కలెక్టర్లు, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లు బదిలీ అయ్యారు. 47 మంది డిప్యూటీ, 23 మంది స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. రాష్ట్ర వ్యాప్తంగా 15 జిల్లాల అదనపు కలెక్టర్లు, 4 జిల్లాల డీఆర్వోలు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. రెవెన్యూ డిపార్ట్ మెంట్‌లో మొత్తం 70 మంది డిప్యూటీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లను బదిలీ చేశారు. ఇటీవల రెవెన్యూ సంఘాలు పదోన్నతులు, బదిలీల గురించి ఆ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాయి. ఈ క్రమంలోనే రెవెన్యూ శాఖలో ఒకే సారి ఇంత పెద్ద సంఖ్యలో బదిలీ చేయడం చర్చనీయాంశంగా మారింది. పలువురు అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, భూ సేకరణ అధికారులు, సివిల్ సప్లయిస్ వంటి శాఖల్లో పని చేస్తున్న వారిని బదిలీ చేశారు. ఎవరూ ఊహించని రీతిలో వేర్వేరు స్థానాలకు ట్రాన్స్?వర్లు జరిగాయి. ఈ మేరకు సోమవారం రెవెన్యూ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఉత్తర్వులు జారీ చేశారు. హైడ్రా విస్తరణ, కొత్త ఆర్వోఆర్ చట్టం, ధరణి స్థానంలో భూమాత, పెండింగ్ భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ స్థలాల రక్షణ వంటి అనేకాంశాల నేపథ్యంలో ఈ బదిలీలు జరిగినట్లు తెలిస్తోంది.

# నగరంలో నెలరోజుల పాటు ఆంక్షలు

## అశింతి సృష్టించేందుకు కొందరు యత్న్: సిపి

హైదరాబాద్, **అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ నగరంలో నెలరోజులపాటు ఆంక్షలు విధిస్తున్నామంటూ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ ఆదేశాలు జారీ చేశారు. నగరంలో అశాంతిని సృష్టించడానికి పలు సంస్థలు, పార్టీలు ప్రయత్నిస్తున్నాయని విశ్వసనీయ సమాచారం ఉండటంతో ఆంక్షలు విధిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. నవంబర్ 28 సాయంత్రం ఆరు గంటల వరకు నెల రోజులపాటు నగరంలో సభలు, సమావేశాలు, ధర్నాలు, రాస్తారోకోలు, ర్యాలీలపై నిషేధం విధిస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా ఐదుగురికి మించి గుమికూడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బీఎన్ఎస్ సెక్షన్ 163 (పాత సీఆర్పీసీ 144 సెక్షన్) కింద ఆంక్షలు విధించినట్లు ఆదేశాల్లో వివరించారు. ఇటీవల సికింద్రాబాద్‌లో ముత్యాలమ్మ గుడిపై దాడి ఘటన తర్వాత అల్లర్లు రేగిన సంగతి విదితమే. దీనికి తోడు గ్రూప్-1 విద్యార్థులు, మూసీ నిర్వాసితులు, బెటాలియన్ పోలీసుల వరుస ఆందోళనలతో హైదరాబాద్‌లో పోలీసులకు శాంతిభద్రతల నిర్వహణ సవాలుగా మారింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో ఈ తాజా ఆంక్షలు విధించినట్లు సమాచారం.

# రాజ్ పాకాలకు రెండ్రోజుల సమయం ఇవ్వండి

## జన్వాడ ఫామ్‌హౌజ్ కేసులో హైకోర్టులో విచారణ

## విచారణకు హాజరు కాని విజయ్ మద్దూరి

## తన ఫోన్ బదులు మరొకరి ఫోన్ ఇచ్చిన విజయ్

## కేటీఆర్ సతీమణిని విచారించిన పోలీసులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

జన్వాడ ఫామ్ హౌస్ కేసుకు సంబంధించి కేటీఆర్ బామ్మర్ది రాజ్‌పాకాల దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. విచారణకు హాజరయ్యేందుకు రాజ్‌పాకాలకు 2 రోజుల సమయం ఇవ్వాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. జన్వాడ ఫామ్ కేసు విచారణలో ఆధారాలు లభిస్తే చర్యలు తీసుకుంటామని పోలీసుల తరఫున ఏఏజీ కోర్టుకు తెలపగా.. నిబంధనల ప్రకారమే ముందుకు వెళ్లాలని న్యాయస్థానం సూచించింది.కాగా, తెలంగాణలో సంచలనం సృష్టించిన జన్వాడ ఫామ్ హౌస్ రేవ్ పార్టీపై పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల, విజయ్ మద్దూరిని పోలీసులు ఈ కేసులో ఏ1, ఏ2 నిందితులుగా చేర్చారు. ఈ క్రమంలో జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు తనను అక్రమంగా అరెస్ట్ చేయాలని ప్రయత్నిస్తున్నారని.. తనను అరెస్ట్ చేయకుండా పోలీసులకు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ హైకోర్టులో రాజ్ పాకాల లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. పోలీసుల ముందు హాజరయ్యేందుకు రాజ్ పాకాలకు రెండు రోజుల సమయం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. కాగా, జన్వాడ్ ఫామ్ కేసులో కీలక నిందితుడైన రాజ్ పాకాల నివాసం ఓరియన్ విల్లాలో ఆదివారం పోలీసులు సోదాలు చేశారు. అనంతరం పరారీలో ఉన్న రాజ్ పాకాలకు విచారణకు హాజరు కావాలంటూ ఆయన నివాసానికి నోటీసులు అంటించి వెళ్లారు. ఈ క్రమంలోనే రాజ్ పాకాల న్యాయస్థానాన్ని ఆశ్రయించాడు. ఇదిలావుంటే జన్వాడ ఫామ్ హౌస్ కేసులో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ క్రమంలోనే ఫామ్ హౌస్‌లో పార్టీకి హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సతీమణిని పోలీసులు విచారించారు. మరోవైపు.. ఈ కేసులో కీలక నిందితుడిగా ఉన్న విజయ్ మద్దూరి పోలీసుల దర్యాప్తుకు సహకరించ లేదు. ఆదివారం విచారణకు హాజరైన విజయ్ మద్దూరి.. సోమవారం పోలీసుల దర్యాప్తుకు డుమ్మా కొట్టాడు. జన్వాడ ఫామ్ హౌస్‌లో రైడ్ సమయంలో తన మొబైల్ దాచిపెట్టి మరో మహిళ మొబైల్‌ను విజయ్ మద్దూరి తమకు ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. తన మొబైల్ దొరికితే డ్రగ్స్ లింక్స్ బయటపడతాయన్న భయంతోనే విజయ మద్దూరి వేరే మహిళ ఫోన్ అందజేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దాడుల సమయంలో విజయ్ మద్దూరి సతీమణి ఆయన పక్కనే ఉండగా.. తన సతీమణి నెంబర్ కాకుండా థర్డ్ పర్సన్ నెంబర్‌ను ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు. పార్టీలో డబ్బులు కాకుండా కాయిన్స్ రూపంలో పేకాట ఆడినట్లు గుర్తించిన పోలీసులు.. దర్యాప్తులో పేకాట ఆడినట్లు తేలితే మరో కేసు నమోదు చేసే యోచనలో పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. దాడుల సమయంలో పోలీసుల కంటపడకుండా కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాలా పరార్ అయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో రాజ్ పాకాలా, విజయ మద్దూరి నోరు మెదిపితే కేసు దర్యాప్తు ముందుకు సాగుతోందంటున్నారు.

# రాజ్‌పాకాల డ్రగ్స్ తీసుకున్నట్లు రుజువులు

## బామ్మర్ది తప్పు చేస్తే వెనకేసుకు వస్తారా

## జన్వాడ ఫామ్‌హౌస్ వ్యవహారంపై కెటిఆర్ సమాధానం ఇవ్వాలి

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఘాటు విమర్శలు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాజ్ పాకాల పామ్ హౌస్‌లో డ్రగ్స్ వాడినట్లు పెద్ద అభియోగం ఉందని.. కేటీఆర్ దానికి సమాధానం చెప్పాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి డిమాండ్ చేశారు. బామ్మర్ది తప్పు చేస్తే పోలీసులకు సహకరించకుండా కెటిఆర్ ఎదురుదాడి చేస్తున్నాడని మండిపడ్డారు. జన్వాడ ఫామ్ హౌస్ వ్యవహారంపై సమాధానం చెప్పాలని అన్నారు. తాజాగా ఈ అంశంపై స్పందించిన మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి కేటీఆర్ పై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. బామ్మర్ది తప్పుచెస్తే కేటీఆర్ వెనుకేసుకొచ్చే ప్రయత్నం చేయొద్దని.. బామ్మర్ది తప్పును వెనుకేసుకొస్తే కేటీఆర్ రాజకీయంగా సమాధి కాక తప్పదని అన్నారు. తప్పు చేయక పోతే హోస్ట్ రాజ్ పాకాల ఎందుకు పారిపోయాడని ప్రశ్నించారు. జన్వాడ పామ్ హౌస్ లో స్టింగ్ ఆపరేషన్ జరగలేదని.. కేవలం పిర్యాదు మేరకే పోలీసులు దాడి చేశారని స్పష్టం చేశారు. రాజ్ పాకాల గతంలో జూబ్లీ హిల్స్ లో హై లైఫ్ పబ్ ను నడిపాడని..ఆ పబ్ లో రాజ్ పాకాల డ్రగ్స్ నడిపాడని అందరికీ తెలుసని అన్నారు. ఓనర్ రాజ్ పాకాల లేకుండా ఇంట్లో దావత్ చేస్తారా అని ప్రశ్నించారు. రాజ్ పాకాల క్లోజ్ ఫ్రెండ్ విజయ్ మద్దూరి డ్రగ్స్ తీసుకొని అడ్డంగా దొరికిపోయాడని అన్నారు. రాజ్ పాకాల పోలీసుల ఎదుట జరిగిన విషయం చెప్పకపోతే అందరూ డ్రగ్స్ వాడినట్లు ప్రజలు భావిస్తారని అన్నారు. రాజ్ పాకాల 111 జీవోలో ఇల్లు ఎలా కట్టుకున్నారని ప్రశ్నించారు. 9 ఏండ్లు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ కు లిక్కర్ కు పర్మిషన్ తీసుకోవాలాని తెలియదా అని ప్రశ్నించారు. గృహ ప్రవేశం చేసి దావతలు చేసుకోవడం తెలంగాణలో కొత్తేమికాదని.. తెలంగాణలో రూల్ ఆఫ్ లా వచ్చింది కాబట్టి ఇప్పుడు ఇవన్నీ బయట పడుతున్నాయని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో విచ్చల విడిగా ఎక్కడ పడితే అక్కడ మద్యం,డ్రగ్స్ ఏరులై పారిందని అన్నారు. 16 విదేశీ మద్యం బాటిళ్లతో రాజ్ పాకాల అడ్డంగా దొరికి పోయారని.. 6.5 లీటర్ల కంటే ఎక్కువ మద్యం ఉంటే ఎక్సైజ్ పరిమిషన్ తీసుకోవాలని కేటీఆర్ కు తెలియదా అని ప్రశ్నించారు. ఎక్సైజ్ డిపా÷-టం÷-మెంట్ కు సెర్చ్ చేయడానికి వారెంట్ అవసరం లేదని చట్టం చెప్తుందని.. అది తెలియక కేటీఆర్ నవ్వుల పాలు అవుతున్నారని ఎద్దేవా చేశారు. త్వరలో జడ్జిలతో జరిగే విచారణలో కాళేశ్వరం స్కామ్,ఫోన్ ట్యాపింగ్,భూదాన్ స్కామ్ లు బయటకు వస్తాయని యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంత్రిగా పని చేసిన కేటీఆర్‌కి చట్టాలపై కనీస అవగాహన లేదని యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బావమరిదిని కాపాడుకోవడం కోసం కేటీఆర్ నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ఆరోపించారు. రేవ్ పార్టీ జరిగిందని ప్రభుత్వం ఎక్కడా చెప్పలేదు. మీడియాలో కథనాలు మాత్రమే వచ్చాయని గుర్తించాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరుండి ప్రచారం చేయించినట్లు ప్రతిపక్ష నేతలు అక్కసు వెళ్లగక్కుతున్నారు. మీ ప్రభుత్వం గతంలో చేసినట్లుగా ఫామ్‌హౌస్‌లో స్టింగ్, కోవర్ట్ ఆపరేషన్లు ఇప్పుడు జరగలేదు. జన్వాడ ఫామ్‌హౌస్‌లో ఎలాంటి స్టింగ్ ఆపరేషన్ చేయలేదు. జూబ్లీహిల్స్ హై లైఫ్ పబ్‌కు రాజ్ పాకాల గతంలో యజమానిగా ఉన్నారు. డ్రగ్స్ తీసుకున్న జూబ్లీహిల్స్ గ్యాంగ్‌లో రాజ్ పాకాల సభ్యుడనే ప్రచారం కూడా జరిగింది. గత ప్రభుత్వ హయాంలో జూబ్లీహిల్స్‌లో పబ్‌లకు అనుమతులు ఇప్పించింది రాజ్ పాకాలనే. డ్రగ్స్‌కు స్వర్గం అని చెప్పే సన్‌బర్న్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించడానికి రాజ్ పాకాల ప్రయత్నించారు. జన్వాడ ఫామ్‌హౌజ్‌లో జరిగిన పార్టీకి సంబధించి రాజ్ పాకాల మీడియా ముందుకు వచ్చి వివరణ ఇచ్చి ఉంటే అనుమానాలు వచ్చేవి కావు. డ్రగ్స్ తీసుకోలేదని రాజ్ పాకాల నిరూపించుకోవాలి. రాజ్ పాకాల వెంటనే పోలీసులకు లొంగిపోయి వివరణ ఇవ్వాలి. తనకు రాజ్ పాకాలనే కొకైన్ ఇచ్చాడని విజయ్ మద్దూరి పోలీసులకు స్టేట్‌మెంట్ ఇచ్చాడు.. ఇది చాలా తీవ్రంగా పరిగణించాల్సిన విషయం అని అన్నారు.

# రేవంత్ పాలనలో రోడ్డెక్కనిది ఎవరు

## 11 నెలల పాలనలో అన్నీ మోసలే

## నిరుద్యోగులకు భృతి లేదు..నియామకాలు లేవు

## ఫీజు రియంబర్స్‌మెంట్..రైతు భరోసా ఏమైంది

## ప్రభుత్వం విఫలమై ప్రతిపక్షంపై దాడి చేస్తోంది

## రేవంత్ పాలనపై హరీష్ రావు మండిపాటు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రేవంత్ రెడ్డి నీ పాలనలో.. మోసం చేయనిది ఎవర్ని..? రోడ్డు మీదకు తీసుకురానిది ఎవర్ని..? అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు సూటిగా ప్రశ్నించారు. అన్ని కోణాల్లో ఈ ప్రభుత్వం విఫలమై దిక్కుతోచక ప్రతిపక్షంపై దాడులు చేస్తున్నారని హరీశ్‌రావు మండిపడ్డారు. ప్రజాపాలన తొలగిపోయి.. కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయలైందని తెలిపారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు మాట్లాడారు.ఈ రాష్ట్రంలోని విద్యార్థులను, నిరుద్యగులు, ఉద్యోగులను మోసం చేశారని అన్నారు. 2 లక్షల ఉద్యోగాలను ఏడాదిలో భర్తీ చేస్తానని చెప్పారు. నిరుద్యోగులకు 4 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి నట్టేట ముంచారు. ఇక కాంగ్రెస్ ఏడాది పాలనకు ఒక్క నెల మిగిలింది. కనీసం 10 శాతం అంటే 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చావా..? నిరుద్యోగులను దగా చేశావు. నిరుద్యోగ భృతిపై అసెంబ్లీలో అడిగితే హామీ ఇవ్వలేదని రేవంత్ రెడ్డి మోసపు మాటలు మాట్లాడారు. విద్యార్థులకు భరోసా కార్డు ఇస్తా అన్నావు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు ఇప్పటి వరకు కూడా నయా పైసా ఇవ్వలేదు. దివంగత సీఎం రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని కేసీఆర్ మానవీకోణంలో ఆలోచించి కొనసాగించారు. కకాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్నా ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వలేదు. విద్యార్థుల బతుకులు ఆగం అవుతుంటే.. నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోంది అని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగులకు మూడు డీఏలు ఇస్తానని మాటిచ్చావు. పెండింగ్‌లో బిల్లులు క్లియర్ చేస్తా అన్నావు. పీఆర్సీ ప్రకటించి వేతనాలు పెంచుతానని ప్రకటించావు. ఇందులో ఏ ఒక్కటి కూడా అమలు కాలేదు. పీఆర్సీ ఉలుకే లేదు. ఒక్క డీఏ ఇచ్చి దీపావళి పండుగ జరుపుకోండి అంటున్నారు. ఎన్నికలకు ముందు కేసీఆర్ నిర్ణయించిన డీఏనే ఇప్పుడి స్తున్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 15 డీఏలు ఇచ్చింది. ఐదు డీఏలు పెండింగ్‌లో ఉండే.. కనీసం మూడు అయినా ఇస్తావు అనుకుంటే.. ఒక్క డీఏతో సర్దిపెడుతున్నావు. పీఆర్సీ ఇవ్వక, ఓపీఎస్ అమలు చేయక, 317 జీవో పరిష్కరించకుండా ఉద్యోగులను మోసం చేశారు. ఉపాధ్యాయ ఉద్యోగులకు తీవ్రమైన అన్యాయం చేశారు. 6 వేల మంది టీచర్లు పదవీ విరమణ పొందారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌లో వారికి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. మూడేండ్లకు నాలుగేండ్లకు ఇస్తామని చెప్పిన ప్రభుత్వం ఏదైనా ఉందా అంటే అది కేవలం రేవంత్ రెడ్డి ప్రభుత్వమే అని హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారని అన్నారు. రాష్ట్రంలో 11 నెలల రేవంత్ రెడ్డి పాలన చూస్తే ప్రజా పాలన కాదు ప్రజా పీడనగా కనబడుతుంది. ప్రజా పాలన తొలిగిపోయి కాంగ్రెస్ పార్టీ వికృతరూపం బట్టబయటలైంది. ఏ వర్గానికి తామిచ్చిన హామీలను నిలబెట్టుకోలేకపోయింది. సీఎం వికృతరూపాన్ని చూసి ప్రజలు విస్తుపోతున్నారు. రాష్ట్రంలో ఎక్కడా చూసినా ధర్నాలతో అట్టుడికి పోతోందని అన్నారు. దర్నాలు చేస్తున్న వారిని చర్చలకు పిలవొచ్చు కదా..? ఎందుకు చర్చలు జరపడం లేదు. ఎందుకు తిరగబడుతున్నారు. నోటికొచ్చినట్టు మాట్లాడడం మాత్రమే ముఖ్యమంత్రికి తెలుసు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలపై ఎందుకు దృష్టి పెట్టడం లేదు. హామీలు అమలు చేయమంటే నోటికొచ్చినట్టు తిడుతున్నవ్. ఇది సీఎం వైఖరి అని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఒక్క పంటకు కూడా రైతు బంధు లేదు. పదిహేను వేలు కాదు కదా..? ఉన్న పదివేలు కూడా రావడం లేదు. చివరకు పంటలు కొనే దిక్కు లేదని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పత్తి కొనుగోళ్లు జరగడం లేదు. రూ. 7521కు క్వింటాల్ పత్తి కొంటామని మద్దతు ధర ప్రకటించారు. కానీ రైతులు రూ. 5500కు పత్తి అమ్ముకుంటున్న పరిస్థితి. మద్దతు ధర రాకపోతే ఇప్పటి వరకు ప్రభుత్వం నుంచి ఉలుకుపలుకు లేదు. దిగాలుగా ఉన్న పత్తి రైతుకు.. అండగా నిలవడం లేదు. బోనస్ కాదు కదా.. మద్దతు ధర రావడం లేదు. వరంగల్, ఆదిలాబాద్, ఖమ్మంలో రైతులు రో÷-డడెక్కితే నీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని అన్నారు. కొబ్బరికాయలు కొడుతున్నారు.. కానీ ధాన్యం కొనుగోళ్లు జరగడం లేదు. చివరకు వరి ధాన్యాన్ని రూ. 1900కు అమ్ముకుంటున్నారు. రైతులు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారు. మక్క రైతులకు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం లేదు. సోయాబీన్ రైతులను పట్టించుకోవడం లేదు. రైతులను రోడ్డు మీదకు తీసుకొచ్చిన పరిస్థితి కాంగ్రెస్ పాలనలో దాపురించిందని హరీశ్‌రావు తెలిపారు.

# మీ బామ్మర్ది పార్టీలో అమ్మాయిలు ఎవరు

## వారి వివరాలు వెంటనే ప్రకటించండి

## తప్పు చేసినా ఇంకా బుకాయింపా

## కెటిఆర్ తీరుపై షబ్బీర్ అలీ మండిపాటు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మీ బామ్మర్ది ఫామ్ హౌస్‌లో దొరికిన డ్రగ్స్, లిక్కర్, అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు అన్ని బయటపెట్టాలని మాజీ మంత్రి, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. జన్వాడలో కేటీఆర్ బామ్మర్ది రాజ్ పాకాల ఫామ్ హౌస్‌లో జరిగిన రేవ్ పార్టీ ఘటనపై షబ్బీర్ అలీ స్పందించారు. సోమవారం ఆయన గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడుతూ.. . అడ్డంగా దొరికి కూడా బుకాయించడానికి సిగ్గు, శరం ఉందా కేటీఆర్ అంటూ ఘాటు విమర్శలు చేశారు. ముందుగా కేటీఆర్ నార్కో టెస్ట్ చేయించుకోవాలని షబ్బీర్ అలీ డిమాండ్ చేశారు. ప్రతి వారం కేటీఆర్ బామ్మర్ది రేవ్ పార్టీ పెడుతున్నారని పోలీసులకు సమాచారం ఉందని.. పక్కా ఇన్ఫర్మేషన్‌తోనే పోలీసులు దాడి చేశారని తెలిపారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌కు నాకు సంబంధం లేదు అన్నావ్.. హైడ్రా ఎపిసోడ్‌తో నా దోస్త్ ఫామ్ హౌస్ అన్నావ్.. ఇప్పుడేమో మా బామ్మర్ది ఇల్లు అంటున్నావ్.. కేటీఆర్ నోరు తెరిస్తే అబద్దాలేనని విమర్శించారు. పార్టీలో లీటర్ లిక్కర్, 6 బీర్లు మాత్రమే ఉండాలని ఎక్సైజ్ నిబంధనలు ఉన్నాయి. కానీ ఆ పార్టీలో పెద్ద ఎత్తున మద్యం పట్టుబడిందని అన్నారు. చట్టం తెలిసిన వ్యక్తులే తప్పులు చేస్తే పోలీసులు కేసులు పెట్టక పోతే ఏం చేస్తారని నిలదీశారు. జన్వాడ ఫామ్ హౌస్ ఘటనపై త్వరలో వాస్తవాలు అన్ని ప్రజల ముందు పెడతామని స్పష్టం చేశారు. గతంలో జన్వాడ ఫామ్ హౌస్‌పై డ్రోన్ ఎగరేసి వాస్తవాలు బయటపెట్టినందుకు చిన్ని పిట్టి కేసులో ఆ రోజు ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ ప్రభుత్వం జైల్లో పెట్టింది. అండర్ ట్రయల్ ముద్దాయిగా జైల్లో పెట్టి రేవంత్ రెడ్డిని చంపాలని చూశారని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆనాడు జైల్లో రేవంత్ రెడ్డి హత్యకు కుట్ర చేస్తే.. ప్రజల అతడిని ముఖ్యమంత్రిని చేశారన్నారు. కేటీఆర్ హవాయి చెప్పల్ నుండి హవాయి జహజ్ వరకు ఎదిగారు. ఈ ఆస్తులన్నీ ఎక్కడి నుండి వచ్చాయో ఆయన ఆస్తులపై ప్రభుత్వం విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పోలీసు విచారణలు అన్ని సీఎం క్యాంప్ ఆఫీసులో జరిగాయి.. కేసీఆర్ ఏమైనా జడ్జా అని ప్రశ్నించారు.



# కొమురవెల్లి ఆలయాభివృద్ధికి కృషి





## మా కుటుంబ ఇలవేల్పు కొమురవెల్లి మల్లన్న

## మంత్రి సురేఖకు పూర్ణకుంభంతో స్వాగతం

**కొమురవెల్లి, అక్షిత న్యూస్ :**

చేర్యాలలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జునస్వామి వారి దేవస్థానాన్ని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. దేవాలయ సాంప్రదాయం ప్రకారం ఒగ్గు పూజారులు, వేదపండితులు మంత్రికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి సురేఖ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి అభిషేకం, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి ఆలయ అర్చకులు మంత్రికి స్వామివారి తీర్థప్రసాదాలను అందించి, వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు మంత్రికి స్వామివారి చిత్రపటాన్ని బహూకరించారు. అనంతరం మంత్రి సురేఖ ఆలయ సిబ్బందితో కలిసి దేవాలయాన్ని, పరిసరాలను పరిశీలించారు. ఆ తర్వాత తమ మనవడి పుట్టు వెంట్రుకలను స్వామివారికి సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ, తమ కుటుంబ ఇలవేల్పు అయిన కొమురవెల్లి మల్లన్నను ప్రతి యేడు దర్శించుకుంటామని తెలిపారు. ఆనవాయితీగా తమ మనవడి పుట్టు వెంట్రుకలు సమర్పించేందుకు కొమురవెల్లి దేవస్థానానికి వచ్చినట్లు మంత్రి తెలిపారు. కొమురవెల్లి ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయాల్సిన అవసరం వుందని మంత్రి అన్నారు. ఈ దిశగా డిపిఆర్ లు ప్రిపేర్ చేసి, ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి సురేఖ తెలిపారు. డిసెంబర్ లో స్వామివారి కళ్యాణమున్న నేపథ్యంలో కళ్యాణం అనంతరం అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తామని మంత్రి సురేఖ ప్రకటించారు. పెండింగ్ పనుల పూర్తికి చర్యలు చేపట్టేలా అధికారులతో చర్చిస్తానని మంత్రి స్పష్టం చేశారు. గొల్ల కురుమలకు ఆరాధ్య దైవమైన కొమురవెల్లి మల్లన్న ఆలయాన్ని యాదగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం స్థాయిలో గొప్పగా అభివృద్ధి చేసేందుకు కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన భూసమీకరణ సంబంధిత అంశాలపై సమీక్షించిన అనంతరం దేవాలయాభివృద్ధికి తీసుకోవాల్సిన తదుపరి చర్యలపై ఓ నిర్ణయానికి వస్తామని మంత్రి సురేఖ స్పష్టం చేశారు.

# మరణించిన హెూంగార్డ్ కుటుంబానికి 30లక్షల ప్రమాద బీమా అందజేత



**వరంగల్, అక్షిత బ్యూరో:**

తోలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో రోడ్డు ప్రమాదంలో మరణించిన హెూంగార్డ్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా 30లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును అందజేసారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ హెూంగార్డ్ విభాగానికి చెందిన వి.సుధాకర్ మామూనూర్ నాల్గవ పటాలంలో విధులు నిర్వహిస్తుండగా, గత ఆగస్టు 13వ తేదిన మామూనూర్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో హెూంగార్డ్ సుధాకర్ మరణించడం జరిగింది. మరణించిన సుధాకర్ యాక్సిస్ బ్యాంక్ జీతానికి సంబంధించిన ఖాతాదారుడు కావడంతో యాక్సిస్ యాజమాన్య మరణించిన హెూంగార్డ్ కుటుంబానికి ముప్పై లక్షల రూపాయల ప్రమాద బీమా చెక్కును మరణించిన హెూంగార్డ్ సతీమణి కొమలకు వరంగల్ పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మరణించిన హెూంగార్డ్ కుటుంబ సభ్యుల స్థితిగతులను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకోవడంతో పాటు, పోలీస్‌పరంగా సహాయ సహకారాలు అందిస్తామని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో హెూంగార్డ్స్ ఆర్.ఐ చంద్ర శేఖర్, యాక్సిస్ బ్యాంక్ వరంగల్ ఏరియా బాధ్యుడు కృష్ణ హెూసూర్, బ్యాంక్ సిబ్బంది వంశీ, శ్రీధర్ పాల్గోన్నారు.

# సీనియర్ నాయకులు తంగెళ్ళ బుచ్చయ్య మృతి బాధాకరం

## బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి



**అక్షిత ప్రతినిధి అనంతగిరి**

సీనియర్ నాయకులు తంగెళ్ళ బుచ్చయ్య మృతి బాధాకరమని బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి అన్నారు.మండల పరిధిలోని చనుపల్లి గ్రామానికి చెందిన తంగెళ్ళ బుచ్చయ్య ఇటీవల అనారోగ్యానికి గురై సోమవారం మృతి చెందారు.కాగా బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి బుచ్చయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళు లర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మంచితనంకు మారుపేరుగా గ్రామనికి బుచ్చయ్య చేసిన సేవలును గుర్తుచేసుకున్నారు.బుచ్చయ్య ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పారు.ఆయన వెంట బి ఆర్ ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు ధనవంత్ రెడ్డి,గరిడేపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నత చదువులకు పేదరికం అడ్డు కాకూడదు మాతృ భూమి చారిటబుల్ ట్రస్టు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నర్సంపేట పట్టణానికి చెందిన కల్లపల్లి కరుణ దీపు 2024 నీట్ పరీక్షలో మంచి మార్కులు సాధించి సూర్యాపేటలోని ప్రభుత్వ వైద్య కళాశాల లో ఎంబిబిఎస్ అడ్మిషన్ పొందిందగా పేదరికం వలన చదువుకు ఆటంకం కలుగుతుందని దీనికి సహాయం చేయాలని మాతృభూమి చారిటబుల్ ట్రస్ట్ ను ఆశ్రయించిందని దీనికి సానుకూలంగా స్పందించిన ట్రస్ట్ చైర్మన్ ఏ మోహన్ రావు వినోద స్పందించి ఎంబిబిఎస్ చదువుకు ఐదు సంవత్సరాలు ఫీజును ప్రతి సంవత్సరం చెల్లించడానికి ట్రస్టు నిర్ణయించిందని తన లక్ష్యాన్ని సాధించడానికి తాము సహాయపడుతున్నామని తెలిపారు మొదటి విడత నలభై తొమ్మిది వేల డిడి నీ విద్యార్థినికి అందించారు. ట్రస్టు ద్వారా సహాయం అందజేసినందుకు విద్యార్థి తండ్రి ప్రణయ్ దీప్ నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. తాను డాక్టర్ చదువు పూర్తి చేసి నిరుపేదలకు కూడా సహాయం చేస్తామని విద్యార్థిని తెలిపారు.



# ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర...!

## చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత వెంకటాచారి...!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ప్రభుత్వం కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు పండించిన ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని, దళారులను నమ్మి మోసపోవద్దని వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న అన్నారు. సోమవారం బచ్చన్నపేట మండలంలోని సాల్వాపూర్ గ్రామంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం వారు మాట్లాడుతూ క్వింటాల్ వరి ధాన్యానికి రూ.2320, సాధారణ రకం వడ్లకు రూ.2300తో పాటు సన్నరకం వడ్లకు రూ.500 బోనస్ ను ప్రభుత్వంకేటాయించిందన్నారు.ఈ కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వెలుగు సీసీ నరసింహులు, దీపిక గ్రామ సంఘము అధ్యక్షురాలు, కవిత వివో ఓ బి సభ్యులు కొనుగోలు కమిటీ సభ్యులు పద్మ, నవనీత, లక్ష్మి, ధనలక్ష్మి, సోనీ, రైతులు మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం



**కోదాడ అక్షిత ప్రతినిధి**

కె ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలలో 19 81...84 బ్యాచ్ బికాం చదువుకున్న పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం హైదరాబాదులో సోమవారం ఆనంద ఉత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు.. నాలుగు దశాబ్దాల అనంతరం జరుపుకున్న ఈ సమ్మేళనంలో అప్పటి జ్ఞాపకాలను గుర్తుచేసుకొని ఆప్యాయంగా పలకరించుకుంటూ కుటుంబ యోగక్షేమాలను తెలుసుకున్నారు.అప్పుడు ఆంగ్లం బోధించిన మేరీ కుట్టి మేడం ను శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ వేడుకలో పూర్వ విద్యార్థులు సూర్య ప్రకాష్ బి ఎస్ ఆర్ వేణుగోపాల శర్మ చింతలపాటి.. సైదిరెడ్డి రాజేంద్రప్రసాద్ .పద్మ జయశ్రీ అశోక్ మధు రమేష్ పరాంకుశం వెంకటేశ్వరరావు తోపాటు పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# వీరశేఖర్‌నీ మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు



**అక్షిత, (తిరుమలగిరి) సాగర్:**

నూతనంగా తిరుమలగిరి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గా వీరశేఖర్ బాధ్యతలు చేపట్టిన వారిని మర్యాదపూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలియజేసిన మండల కాంగ్రెస్ నాయకులు....తిరుమలగిరి సాగర్ న్యూస్ :- మండల కేంద్రంలో తిరుమలగిరి సాగర్ మండల పోలీస్ స్టేషన్ ఎస్సైగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వీరశేఖర్ నీ మర్యాదపూర్వకంగా కలిసిన మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేసినారు .ఈ సందర్భంగా వారిని శాలువాకప్పి, మిఠాయిలు పంచి ,స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జటావత్ లాలు నాయక్ ,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ ముని నాయక్, మాజీ ఎంపీటీసీలు హచ్చు నాయక్ ,శౌరి నాయక్,బిక్కు నాయక్, యువజన మండల అధ్యక్షులు అనుముల అంజి, హరినాయక్, కుర్ర శంకర్ నాయక్, సర్దార్, అనుముల సాలయ్య,కస్నా, శ్రీను, సైదులు,రత్య, లింగాల సైదులు, నరేష్ నాయక్, బాలు నాయక్ ,నాగేందర్ నాయక్, ,రమేష్ పాల్గొన్నారు....



# పౌల్ట్రీ ఫారం యువ రైతు దాసరి శ్రీశైలంను సన్మానించిన తహశీల్దారు జక్కర్తి శ్రీనివాసులు





**మునుగోడు, అక్షిత ప్రతినిధి:**

కొంపల్లి గ్రామం లోని ఈ సీ పౌల్ట్రీ ఫారం నిర్వాహకులు దాసరి శ్రీశైలం ను పౌల్ట్రీ వివరాలు మునుగోడు మాజీ తాసిల్దార్ జక్కర్తి శ్రీనివాసులు అడిగి తెలుసుకున్నారు. ఈ సీ ఫామ్‌మొదటగా 12 వేయిల ఫారం ఏర్పాటు ఇప్పుడు 40 వేయిల ఫారం కు విస్తరించి ఎన్విరాన్మెంట్ ఫ్రెండ్లీ గా వుంటూ ప్రతి ఏడాది దాదాపుగా 40.00 లక్షల ఆదాయం సంపాదిస్తూ దేశానికే నూతన ఆవిష్కరణలతో పౌల్ట్రీ నిర్వహిస్తున్న ఆధునిక రైతు దాసరి శ్రీశైలం ను సన్మానించిన తహశీల్దారు శ్రీనివాసులు.,తన స్వంత గ్రామంలో ఆసక్తి గల రైతులకు చూపిస్తూ, ప్రతి వ్యక్తి ఒక స్వంత స్టార్టప్ లా ఓనర్ అయ్యి, వేరే వారికి ఉపాదిచుపూతు వున్న శ్రీశైలం ను ఆదర్శంగా తీసుకోని జీవితంలో సెట్ కావాలని తన కోరిక అని , నియోజిక వర్గంలోని అందరు యువ రైతులు ఇట్టి ఫారం ను సందర్శించాలి అని అందుకే తన స్వంత ఊరినుండి దాదాపుగా 20 మంది యువ రైతులతో ఇట్టి ఫారం ను సందర్శించామని తెలియపరచాడు.ఈ సందర్భంగా దాసరి శ్రీశైలం మాటలాడుతు, తన ఈ సి పౌల్ట్రీ ఫార్మ్ ను దేశం లోని చత్తిస్గహాడ్, ఒరిస్సా, గుంటూరు, శ్రీకాకుళం అన్ని రాష్టాలు జిల్లాల నుండి సందర్శించి కొత్తగా ఏర్పాటు చేస్తున్నారని , కానీ లోకల్ వారు రావడం లేదని , వస్తే లోకల్ వారికి అందరికి అన్ని సలహాలు , ఇతర సహాయాలు అందిస్తానని తెలిపియున్నారు.

# బాల సదనం సంఘటన దాచిపెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి.. ప్రజావాణి లో కలెక్టర్ కు పిర్యాదు

**ాయాదాద్రి భువనగిరి అక్షిత బ్యూరో**

ఈనెల 14 న భువనగిరి బాలసదనం లో జరిగిన సంఘటనను వారంరోజుల పాటు దాచి పెట్టిన ముగ్గురిపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే కు బాలల హక్కుల కార్యకర్త కొడారి వెంకటేష్, హైమన్ రైట్స్ కమిషన్ జిల్లా అధ్యక్షులు ఎం డి ఇస్తియాక్ , సామాజిక ఉద్యమ నాయకులు పాక జహంగీర్ లు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలసదనం లో జరిగిన సంఘటన డి సి పి ఓ, సిడబ్ల్యుసి చైర్మన్, బాలసదనం సూపరింటెండెంట్ లకు అదే రోజు తెలిసినా , అట్టి విషయాన్ని బయటకు పొక్కకుండా ఉద్దేశ్యపూర్వకంగానే వారం రోజుల పాటు దాచి పెట్టారని వారు ఆరోపించారు. జిల్లా బాలల పరిరక్షణ అధికారి సైదులు ,బాలల పరిరక్షణ సమితి చైర్మన్ జయశ్రీ , మరియు బాలసదనం సూపరింటెండెంట్ లలిత లను సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. బాలికకు జరిగిన అన్యాయాన్ని బయటకు రాకుండా, మెడికల్ సాక్ష్యాధారాలు లేకుండా అధికారులు ప్రయత్నం చేసారని వారు ఆరోపించారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని సంబంధిత అధికారులను విధులనుండి తొలగించాలని వారు కలెక్టర్ ను కోరారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

సంపాదకీయం...

# సవాళ్లలో న్యాయ వ్యవస్థ



భారత దేశ నూతన ప్రధాన న్యాయమూర్తి (సి.జె.ఐ)గా జస్టిస్ సంజీవ్ ఖన్నాను నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉత్తర్వులు జారీ చేశారు. సి.జె.ఐ డి.జె. చంద్రచూడ్ నవంబరు 10వ తేదీన దిగిపోనుండగా జస్టిస్ సంజీవ్ ఖన్నా ఆ మరుసటి రోజు బాధ్యతలు స్వీకరిస్తారు. ఆరు మాసాలు పదవిలో వుండి 2025 మే 13న రిటైర్ అవుతారు. సుప్రీంకోర్టుకు న్యాయమూర్తుల నియామకాలు, ప్రధాన న్యాయమూర్తి ఎంపికలు నిరంతర ప్రక్రియే అయినా ఎప్పటికప్పుడు కొత్త కోణాలు, విమర్శలు, ఆరోపణలు, అంచనాలు సాగుతుంటాయి. రాజ్యాంగ రక్షణ కీలక కర్తవ్యంగా మారిన ప్రస్తుత సందర్భంలో సుప్రీం కోర్టు పాత్ర న్యాయమూర్తుల నేపథ్యం కూడా కీలకంగా తయారైంది. 2024 ఎన్నికల్లో బిజెపి స్వంతంగా మెజార్టీ తెచ్చుకోలేకపోవడానికి రాజ్యాంగంపై దాడి ఒక కారణమనేది నిస్స ందేహం. సంపూర్ణమైన ఆధిక్యత లేదంటే అంతకు మించిన సంఖ్యాబలం కలిగిన ఏకపార్టీ ప్రభుత్వాలున్నప్పుడు న్యాయ వ్యవస్థ ఒకింత ఆలోచించి అడుగు వేస్తుందనేది ఇన్నేళ్ల అనుభవం. నిబద్ధ న్యాయ వ్యవస్థ గురించి కూడా ఎమర్జన్సీలో అప్పటి ప్రధాని ఇందిరా గాంధీ మాట్లాడేవారు. అనేక కోణాల్లో అత్యవసర పరిస్థితిని మించిన మోడీ పాలనలోనూ అదే పరిస్థితి చాలాసార్లు ప్రత్యక్షమైంది. మాజీ న్యాయమంత్రి కీర్తిశేషులు అరుణ్ జైట్లీ విస్తృత ప్రజా మద్దతుగల ప్రభుత్వాలను న్యాయస్థానాలు ఆదేశించడం ఏమిటని ఒక దశలో ప్రశ్నించారు కూడా. ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్ రోజూ అదే చెబుతున్నారు. తెలుగు రాష్ట్రాలలోనూ వేర్వేరు ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు తమ తమ అనుకూలతలను బట్టి కోర్టులపై వ్యాఖ్యలు చేయడం తెలిసిన విషయమే. మోడీ హయాంలో రాఫెల్ కుంభకోణం వంటివి కూడా కోర్టులలో తేలిపోయాయి. అయోధ్య తీర్పు, శబరిమల వివాదం, 370 అధికరణం కాశ్మీర్ స్వతంత్ర ప్రతిపత్తి, పౌరసత్వ సవరణ చట్టం, ఇ.వి.ఎం లు, ఎన్నికల బాండ్లు ఇంకా అనేక అంశాల్లో అత్యున్నత న్యాయస్థానం తీరు అసంతృప్తి మిగిల్చింది.

రాజకీయ నేతలు, మీడియా ప్రముఖులు, సామాజిక కార్యకర్తలు, ఆఖరుకు ముఖ్యమంత్రుల వంటి వారిపై కేసులలోనూ కోర్టులు భిన్న ప్రమాణాలు పాటించడం ప్రశ్నార్థకమైంది. మాజీ సి.జె.ఐ లు, ఇతర న్యాయమూర్తులు కూడా విమర్శలను బేఖాతరు చేసి పదవులలో పునరావాసం పొందారు. బలమైన కార్యనిర్వాహక వర్గం (ఎగ్జిక్యూటివ్) వుంటే న్యాయ వ్యవస్థ గట్టి వైఖరి తీసుకోవడానికి కాస్త తటపటాయిస్తుందని సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ సంజరు కిషన్ కౌల్ అన్నారు.

## చంద్రచూడ్ టు సంజీవ్ ఖన్నా

గత కొన్నేళ్లలోనూ అత్యధిక కాలం దాదాపు రెండేళ్లు పదవిలో వుంటున్న సిజెఐగా చంద్రచూడ్ హయాంలో ఎన్నికల బాండ్లపై వెలువడిన తీర్పు ప్రత్యేకించి చెప్పుకోదగింది. ఎస్.సి వర్గీకరణ, పారిశ్రామిక ఆల్కహాల్‌పై పన్ను, గనులపై రాష్ట్రాల పన్ను హక్కు వంటి విషయాల్లో చివరి ఘట్టంలో తీర్పులిచ్చిన చంద్రచూడ్ ముందు ఇంకా రెండు మూడు కీలక కేసులున్నాయి. ఏమైనా స్వలింగ వివాహాల వంటి సామాజికాంశాల్లో సంచలన తీర్పులకు ఆధ్వర్యం వహించినా రాజకీయ రాజ్యాంగ అంశాల్లో మిశ్రమ వ్యాఖ్యలే మూట కట్టుకున్నారు. ప్రత్యక్ష ప్రసారాలు విస్తృతం చేయడం, సుప్రీం కోర్టులో డిజిటల్ సదుపాయాలతో వార్ రూం ఏర్పాటు చేయడం సి.జె.ఐ చంద్రచూడ్ విజయాలుగా ప్రచారమవుతున్నాయి. హైకోర్టు న్యాయమూర్తుల తీరును తప్పు పట్టడం, సుప్రీం కోర్టులో పలుసార్లు అడ్వకేట్ల తీరుపై ఆగ్రహించడం కూడా చూశాం. సంచలనం సృష్టించిన తిరుపతి లడ్డూ కేసు ధర్మాసనంలో ఆయన లేరుగానీ కోర్టు ముఖ్యమంత్రిపై విమర్శలు చేయడం ఈ కాలంలో జరిగిందే. మరీ ముఖ్యంగా అయోధ్య రామ మందిరానికి అధికారికంగా కాషాయ వస్త్రాల్లో వెళ్లి అదేపనిగా పొగిడి రావడం, తాజాగా వినాయక చవితి వేడుకలకు ప్రధాని మోడీని ఆహ్వానించడం ఆయనను విమర్శలకు గురి చేసింది. మళ్లీ ఇటీవల అయోధ్య తీర్పుకు ముందు దైవ సన్నిధిలో కూర్చున్నట్టు చెప్పడం కూడా వార్తలకూ వ్యాఖ్యలకు కారణమైంది. ఏమైనా తనపైన చరిత్ర ఎలాటి తీర్పునిస్తుందో తెలియదని సి.జె.ఐ భూటాన్ పర్యటనలో స్వయంగా సందేహం వెలిబుచ్చడం విశేషం. తన స్థానంలో నూతన సి.జె.ఐ గా సంజీవ్ ఖన్నా పేరు సిఫార్సు చేయడానికి కూడా ఆయన రెండు మూడు రోజులు అధిక సమయం తీసుకున్నట్టు ఈలోగా కొలీజియంలో కొన్ని నియామకాల సిఫార్సులను ఆమోదింప చేసుకోవడానికి ప్రయత్నాలు చేశారని కూడా కథనాలు వచ్చాయి.

# ఐకెపి, మార్కెట్లకు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చెపట్టాలి

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

బీబీనగర్ మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఐకెపి, మార్కెట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తెచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. సోమవారం రోజున సిపిఎం బీబీనగర్ మండల కమిటీ సమావేశం ఎరుకలి బిక్షపతి అధ్యక్షతన సిపిఎం మండల కార్యాలయం బీబీనగర్ జరుగగా ఈ సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాలలో ఇప్పటికే రైతులు 70 శాతంపైగా వరి చెల్లు కోసి ధాన్యాన్ని మార్కెట్లోకి తీసుకొచ్చారని అన్నారు. మార్కెట్లలల్లో సరైన సౌకర్యాలు లేకపోవడం, వరి ధాన్యాన్ని నిలువ చేసుకోవడానికి పట్టాలు లేకా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వెలిబుచ్చారు. గత పంట సందర్భంలో ధాన్యం కొనుగోలు వెను వెంటనే చెయ్యకపోవడంతో వర్షాలు పడి ధాన్యం తడిసి మొలకెత్తడంతో రైతులు ఆ ధాన్యాన్ని అమ్మడం కోసం అనేక ఇబ్బందులు పడి తక్కువ ధరకు అమ్ముకున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం గత అనుభవాలు దృష్టిలో ఉంచుకొని వెంటనే స్పందించి అన్ని గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తక్షణమే ధాన్యాన్ని కొనుగోలు చేయాలని నర్సింహ డిమాండ్ చేశారు. కాంగ్రెస్



ప్రభుత్వం అధికారంలోకి రావడానికి తమ ఎన్నికల వాగ్దానాలలో వరి ధాన్యానికి 500 రూపాయలు బోనస్ ఇస్తామని చెప్పి నేడు మాట మార్చి సన్నాలకు మాత్రమే బోనస్ ఇస్తామని చెప్పడం సరైనది కాదని దీని పూర్తిగా విరమించుకోవాలని రైతులు పండించిన అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ వచ్చేనెల 3వ తేదీన బీబీనగర్ మండల కేంద్రంలోని షాదీఖానాలో నిర్వహిస్తున్న సిపిఎం 8వ మండల మహాసభలో పార్టీ సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా సిపిఎం జిల్లా కార్యదర్శి యండి. జహంగీర్ , రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పాల్గొంటున్నారని తెలియజేసినారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందాటి దెవెందర్ రెడ్డి , చింతల సుబ్బారెడ్డి , బాలబొయిన జంగయ్య , పి.యాదమ్మ , ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగ బాలునికి వీల్ చైర్ ఇప్పించిన సామాజిక కార్యకర్తలు

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :
యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు గ్రామానికి చెందిన నెమిల గణేష్ (8) పుట్టుకతోనే శారీరక వికలాంగునిగా ఉన్నాడు. 2020 సంవత్సరం లో 70 శాతం శారీరక వికలాంగునిగా డాక్టర్ దృవీకరణ పత్రం కలిగి ఉన్నాడు. కానీ ఇంతవరకు గణేష్ కు వికలాంగుల పించన్ రావడం లేదని, కనీసం కూర్చోవడానికి వీల్ చైర్ కూడా అధికారులు అందించకపోవడంతో బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్, సామాజిక కార్యకర్తలు ఎం డి ఇంతియాజ్, గడ్డం సత్యనారాయణ, ఎం డి ఫసీయొద్దీన్ , ఎండీ ఇస్తియాక్, పాక జహంగీర్ లు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు.

# వికలాంగ బాలునికి వీల్ చైర్ ఇప్పించిన సామాజిక కార్యకర్తలు

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

యాదగిరిగుట్ట మండలం చిన్నకందుకూరు గ్రామానికి చెందిన నెమిల గణేష్ (8) పుట్టుకతోనే శారీరక వికలాంగునిగా ఉన్నాడు. 2020 సంవత్సరం లో 70 శాతం శారీరక వికలాంగునిగా డాక్టర్ దృవీకరణ పత్రం కలిగి ఉన్నాడు. కానీ ఇంతవరకు గణేష్ కు వికలాంగుల పించన్ రావడం లేదని, కనీసం కూర్చోవడానికి వీల్ చైర్ కూడా అధికారులు అందించకపోవడంతో బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్, సామాజిక కార్యకర్తలు ఎం డి ఇంతియాజ్, గడ్డం సత్యనారాయణ, ఎం డి ఫసీయొద్దీన్ , ఎండీ



ఇస్తియాక్, పాక జహంగీర్ లు కలెక్టర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే వెంటనే స్పందించి వికలాంగ బాలుడు నెమిలే గణేష్ కు తక్షణమే వీల్ చైర్ ఇవ్వాలని డి డబ్లూఓ ను ఆదేశించారు. వికలాంగ బాలుడు గణేష్ కు వీల్ చైర్ అందజేసిన కలెక్టర్ కు సామాజిక కార్యకర్తలు కృతజ్ఞతలు తెలిపారు.

# వంటెపాక కరుణాకర్ ని పరామర్శించినా డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్

**నకిరేకల్, అక్షిత ప్రతినిధి:**

నల్లగొండ జిల్లా నకిరేకల్ నియోజకవర్గ ప్రాంతానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు వంటెపాక కరుణాకర్ గారికి నకిరేకల్ పట్టణంలో కేంద్రంలో ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురై హైదరాబాద్ ఎల్.బి నియోజకవర్గంలో పవన్ సాయి హాస్పిటల్ అధినేత ప్రముఖ ఆర్థో పెడిక్ సర్జన్ పేదల డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ కి నేను ఫోన్ చేసి విషయాన్ని తెలియపరిచిన వెంటనే తన హాస్పిటల్ లో అడ్మిట్



చేసుకొని కరుణాకర్ కాలికి రెండు చోట్లా గాయం అయితే తన అత్యాధునిక వైద్యంతో సర్జరీ చేసి వైద్యం అందించి ఒక పేకుటుంబానికి అండగా నిలబడినా డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ అన్న కి ప్రత్యేకంగా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ,వంటెపాక పాల్గొన్నారు.

# ప్రజాపాలన అంటే ఇదేనా

## రేవంత్ సర్కార్‌పై రేగా మండిపాటు

**భద్రాచలం, అక్షిత ప్రతినిధి :**

మాది ప్రజా పాలన అంటూ పదే పదే వల్లె వేస్తున్న ముఖ్యమంత్రి, మంత్రులు రాష్ట్రంలో కక్షపూరిత పాలన సాగిస్తున్నారని, దీనిని ప్రతి ఒక్కరూ గమనిస్తున్నారని బీఆర్ఎస్ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. పదకొండు నెలల పాలనలో సాధించేదేమీ లేదన్నారు. కక్షసాధింపు ధోరణితో కూడుకున్న పాలన సరికాదన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా పాలనను గాలికొదిలేసిన మంత్రులు విదేశీ యాత్రల్లో విహరిస్తూ ప్రజల సొమ్మును దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన హామీలన్నింటినీ విస్మరించిందన్నారు. కేటీఆర్ కుటుంబ సభ్యులు తెలంగాణ సంప్రదాయం ప్రకారం దావత్ చేసుకుంటే దానిని రేవ్ పార్టీగా చిత్రీకరించి రాద్ధాంతం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. తెలంగాణలో ఉప ఎన్నికలు జరిగితే కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమన్నారు. భవిష్యత్ అంతా బీఆర్ఎస్‌దేనని, కార్యకర్తలు అధైర్యపడకుండా ముందుకు సాగాలన్నారు. పాలక ప్రభుత్వాలు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల గొంతునొక్కే ప్రయత్నం చేస్తే అంతకంతకూ ముందుకు పోతామని రేగా స్పష్టం చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు మానే రామకృష్ణ, చర్ల మండల అధ్యక్షుడు సోయం రాజారావు, సీనియర్ నాయకులు శ్రీనివాసరాజు, ఆకోజు సునీల్‌కుమార్, కణితి రాముడు, కోల రాజు, రేసు లక్ష్మి, రామిరెడ్డి, ప్రకాశ్, గుంజా ఏడుకొండలు, సీతామహాలక్ష్మి, కీసర యువరాజు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులపై ఎందుకీ కక్ష

**ఆ పదిమందిని వెంటనే సర్వీసులోకి తీసుకోండి**

**రేంవత్ సర్కార్‌కు హరీష్ రావు డిమాండ్**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

పది మంది పోలీసులను సర్వీస్ నుంచి తొలగించడంపై సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని కోరితే కానిస్టేబుళ్లను సర్వీస్ నుంచి తొలగించడం హేయమైన చర్య అని విమర్శించారు. తాను పోలీసు కుటుంబం నుంచి వచ్చానని, పోలీసుల కష్టాలు తనకు తెలుసని ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఊదరగొట్టారని ౖ÷రైయ్యారు. అధికారం లేకుంటే ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఇంకో మాటనా అని ప్రశ్నించారు. పోలీసుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని, వారి ఆవేదన ఎందుకు అర్థం చేసుకోవడం లేదని నిలదీశారు. భేషజాలు పక్కన పెట్టి టీజీఎస్పీ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని అన్నారు. 10 మందిని ఉద్యోగం నుంచి తొలగిస్తూ జారీ చేసిన ఉత్తర్వులను తక్షణం ఉపసంహరించు కోవాలని చెప్పారు. సస్పెండ్ చేసిన 39 మంది కానిస్టేబుళ్లను కూడా వెంటనే విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏక్ పోలీసు విధానాన్ని అమలు చేయాలని కోరితే 10 మంది కానిస్టేబుళ్లను సర్వీస్ నుండి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం హేయమైన చర్య. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. నేను పోలీసు కుటుంబం నుండి వచ్చిన. పోలీసుల కష్టాలు నాకు తెల్సు. ఇంట్లో భార్య, బిడ్డలు పడే బాధ నాకు తెలుసు.. అంటూ ఎన్నికల సమయంలో ఊదరగొట్టిన రేవంత్ రెడ్డి గారు.. అధికారంలోకి వచ్చాక పోలీసుల పట్ల ఎందుకు ఇంత కర్కశంగా వ్యవహరిస్తున్నారని ప్రశ్నలు గగుప్పించారు. తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం' అంటూ హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

# మూసి ప్రక్షాళనకు వేల సంఖ్యలో ప్రజల మద్దతు

**మూసి ప్రక్షాళన కోసం అన్ని పార్టీలు సహకరిస్తున్నాయి**

**మూసి ప్రక్షాళన చేస్తున్న కుంభం అనిల్ పై బిఆర్ఎస్ నాయకుల ఆరోపణలు సరికాదు**

**10 సంవత్సరాల లో టీఆర్ఎస్ నాయకులు ఏం అభివృద్ధి చేశారు**

**దీపావళి పండుగ నుండి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తాం**

**ధాన్యం కొనుగోలు ఆలస్యమైన రైతులకు ఇబ్బంది లేకుండా కొనుగోలు చేస్తాం**

**ఇది ప్రజా ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేసే ప్రభుత్వం**

**పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్**

**భూదాన్ పోచంపల్లి, అక్షిత ప్రతినిధి**

ఈనెల 26 న పోచంపల్లి మండల కేంద్రం నుండి భారీ ఎత్తున ప్రజలు పాల్గొని మూసుప్రక్షాళన కోసం చేపట్టిన ప్రజా చైతన్య యాత్ర అనుకున్న దానికన్నా వేల సంఖ్యలో ఎక్కువ ప్రజలు, రైతులు వచ్చి విజయవంతం చేశారని పోచంపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ అన్నారు. అందుకు పాక మల్లేష్ యాదవ్ ప్రజలకు రైతులకు ధన్యవాదాలు తెలిపారు. పోచంపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాక మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మూసి ప్రక్షాళన కోసం రేవంత్ రెడ్డి కి మద్దతుగా భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మూసుప్రక్షాళన చేపడితే దానికి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కేటీఆర్ హరీష్ రావు నాయకులు రాదాంతం చేస్తున్నారని మూసి ప్రక్షాళన రైతులు ప్రజలు ఇతర పార్టీ నాయకులు సహకరిస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ నాయకులకు ఏమైందని ఆయన ప్రశ్నించారు. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఏం అభివృద్ధి చేశారని పాక మల్లేష్ యాదవ్ ప్రశ్నించారు. మూసి ప్రజలు రైతులు ఎదురుచూస్తున్నారని స్వచ్ఛందంగా వేల సంఖ్యలో వచ్చి మద్దతు తెలిపారని ప్రక్షాళన చేస్తే ఎంతోమందికి ఉపయోగపడుతుందని ప్రజలకు మంచి చేయడం టిఆర్ఎస్ పార్టీ నాయకులకు నచ్చడం లేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీని బాదనం చేయడానికి లేనిపోని ఆరోపణలు టిఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్నారని టిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు ప్రజలు రైతులు నమ్మే పరిస్థితి లేదన్నారు. ఇది ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం సంక్షేమం చేయడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం దీపావళి పండగ నుండి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని గతంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు మాదిరిగా కూర్చొని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల డ్రా తీయడం కాకుండా గ్రామపంచాయతీ ప్రజలు అధికారుల సమక్షంలో ఎంపిక జరుగుతుందని పాక మల్లేష్ యాదవ్ అన్నారు. రైతుల ధాన్యం కొలువులు ఆలస్యం అయిందని గత ప్రభుత్వ అప్పిదాల కారణమన్నారు. కచ్చితంగా రైతుల ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ నాయకులు



చేస్తున్న కుట్రలు ప్రజలు రైతులు నమ్మే స్థితిలో లేరని ఎస్ పార్టీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలతో ముందుకు సాగుతుందని కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో పోచంపల్లిలో త్వరలో నూతన రోడ్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని పాక మల్లేష్ యాదవ్ అన్నారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా టిఆర్ఎస్ పార్టీ నాయకులు అడ్డుపడ్డ మూసి ప్రక్షాళన జరుగుతుందని అందుకు కుంభ అనిల్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అండగా నిలవాలని పాకం మల్లేష్ యాదవ్ అన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## ఆట



# న్యూజిలాండ్‌తో కీలకం కానున్న వాంఖడే టెస్ట్

**అక్షిత ప్రతినిధి :**

ఒకప్పుడు భారత్ బలమే స్పిన్. ఇప్పుడు స్పిన్ బౌలింగ్ ను ఎదుర్కోవడంలో ఇబ్బందులు పడుతోంది. శ్రీలంక టూర్ లో వన్డే సిరీస్ ను కోల్పోయిన రోహిత్ సేన ఇప్పుడు స్వదేశంలోనే టెస్ట్ సిరీస్ ను కోల్పోయింది. పెద్దగా అంచనాలు లేకుండానే భారత్ న్యూజిలాండ్ చేతిలో ఏకంగా 113 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్షిప్ ఫైనల్చేరాలంటే ఇకపై భారత్ వరుసగా విజయాలు సాధించాలి. దీంతో న్యూజిలాండ్ తో వాంఖడే టెస్ట్ కీలకంగా మారింది. భారత స్టార్ ఆటగాళ్ల అనుభవానికి కూడా ఈ మ్యాచ్ సవాలు విసరబోతోంది. టీమిండియా పరువు నిలబడాలంటే ఆఖరి టెస్టులో తప్పకుండా విజయం సాధించాలి. లేదంటే కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ ఇమేజ్ డ్యామేజ్ అవుతుందని చర్చ జోరుగా జరుగుతోంది. న్యూజిలాండ్ తో మూడో టెస్ట్ కు ముందు హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సంచలన నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఓ రకంగా సీనియర్లకు కూడా స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చినట్లే అని కామెంట్లు సైతం వినిపిస్తున్నాయి. ఆప్షనల్ ప్రాక్టీస్ సెషన్ ను రద్దు చేసినట్టుగా కథనాలు వెలువడుతున్నాయి. ఎవరైనా సరే ప్రాక్టీస్ సెషన్ లో పాల్గొనాల్సిందేనని కఠినంగా గౌతమ్ గంభీర్ హెచ్చరించినట్టుగా తెలుస్తోంది. సాధారణంగా స్టార్ ప్లేయర్లకు ఆప్షనల్ ప్రాక్టీస్ నుంచి ఇందులో మినహాయింపును ఇస్తారు. ఇందులో స్టార్ బ్యాటర్స్, స్టార్ బౌల్లర్స్ పాల్గొంటారా లేదా అనేది వారి ఆసక్తి మీదే ఆధారపడి ఉండేది. అసలైన మ్యాచుకు ముందు గాయపడతారనే భయంతో ఆక్షనల్ ప్రాక్టీస్ సెషన్ ను నిర్వహిస్తూ ఉంటారు. అయితే వాంకడే టెస్ట్ కు ముందు అలాంటి ఛాన్సులు లేనట్టేనని ప్రచారం జరుగుతోంది. కోహ్లీ, రోహిత్, బూమ్రా వంటి వాళ్లకు కూడా సీరియస్ గా ప్రాక్టీస్ చేయాల్సిందేనని కథనాలు వస్తున్నాయి. పూణేలో స్టార్ ప్లేయర్లు కూడా స్పిన్ ను సమర్థవంతంగా ఎదురుకోలేకపోయారు. విరాట్ స్పిన్ బలహీనతలు పదేపదే బయట పడుతున్నాయి. టెస్టుల్లో రోహిత్ శర్మ సైతం నిలకడగా రాణించలే కపోతున్నాడు. అందుకే బ్యాటర్స్ అందరికీ ప్రత్యేకంగా స్పిన్ బౌలింగ్ లో ప్రాక్టీస్ సెషన్ ఏర్పాటు చేయాలనే ఆలోచనలో గౌతమ్ గంభీర్ ఉన్నాడని టాక్ వినిపిస్తోంది. న్యూజిలాండ్, టీమిండియా మధ్య నవంబర్ 1వ తేదీన మూడు టెస్టుల ఫార్మాట్ ప్రారంభమవుతుంది. ఈ మ్యాచ్లో గెలిచి సిరీస్ ను క్లీన్ స్వీప్ చేయాలని కివిస్ ఆరాటపడుతోంది. భారత్ లో చరిత్ర సృష్టించాలని ఆరాటపడుతోంది. ఇదే సమయంలో సిరీస్ లో న్యూజిలాండ్ ఆదిక్యాన్ని 2-1కి తగ్గించడం పైన రోహిత్ శర్మ ఫోకస్ చేసింది. ఆస్ట్రేలియా పర్యటనకు ముందు ఆతిధ్య జట్టు ఆత్మ విశ్వాసం సాధించాలని అనుకుంటుంది. మూడో మ్యాచ్కు ముందు ఈనెల 30, 31న భారత్ ప్రాక్టీస్ సెషన్ లో పాల్గొనబోతోంది. వ్యూహాలు మార్చి రోహిత్ సేన సక్సెస్ అవుతుందా. కివీస్ పైన పంజా విసురుతుందా లేదా అనేది ఆసక్తికరంగా మారింది. శుక్రవారం నుంచి ఇండియా %-% న్యూజిలాండ్ జట్ల మధ్య మూడో టెస్ట్ మ్యాచ్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో తుది జట్టులో మూడు మార్పులు చేసే అవకాశాలు ఉన్నట్లుగా తెలుస్తోంది. బుమ్రా , రిషబ్ పంత్ , రవీంద్ర జడేజాలకు విశ్రాంతి ఇవ్వాలని మేనేజ్మెంట్ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది.




# కెప్టెన్‌గా రాహుల్‌ను వదులుకోవడానికి సిద్ధమైన లక్నో

**అక్షిత ప్రతినిధి :**

లక్నో జట్టు అందరూ అనుకున్నట్టుగానే అడుగులు వేస్తోంది. 2025 ఐపీఎల్ సీజన్లో కెప్టెన్ గా రాహుల్ ను వదులుకోవడానికి సిద్ధమైంది. అంతేకాదు అతడి స్థానంలో కొత్త కెప్టెన్ ను నియమించుకోవడానికి కూడా రెడీ అయింది.. మరో మూడు రోజులు మాత్రమే రిటైన్ లిస్ట్ సమర్పించడానికి గడువు ఉంది. దానికంటే ముందే లక్నో జట్టు సంచలన నిర్ణయాలు తీసుకుంది.. ఇద్దరు అనామక ఆటగాళ్లతో పాటు, ముగ్గురు స్టార్ ఆటగాళ్లను జట్టులో ఉంచుకోనుంది. నిబంధనల ప్రకారం ఈనెల చివరి తేదీ లోపు యాజమాన్యాలు తమ రిటైన్ లిస్టును సమర్పించాల్సి ఉంది.. ఒక్కో జట్టు ఆరుగురు ఆటగాళ్లను రిటైన్ చేసుకోవడానికి అవకాశం ఉంది. అయితే ఇందులో గరిష్టంగా ఐదుగురు క్యాప్డ్ ఆటగాళ్లు , ఇద్దరు అన్ క్యాప్డ్ ఆటగాళ్లకు అవకాశం ఉంది. ఆర్టీఎం కార్డు ద్వారా లేదా బీసీసీ నిబంధనల ప్రకారం నిర్ణయించిన ధరతో రిటైన్ చేసుకోవడానికి ఫ్రాంచైజీలకు అవకాశం ఉంది. అలా రిటైన్ చేసుకునే ఆటగాళ్లకు ఫ్రాంచైజీలు వరుసగా 18, 14, 11 కోట్లు ఇవ్వాలి. ఒకవేళ నాలుగో, ఐదో ఆటగాడిని జట్టులోకి తీసుకోవాలి అనుకుంటే 18, 14 కోట్లు చెల్లించాల్సి ఉంటుంది. అనామక ఆటగాళ్లను రిటైన్ చేసుకోవాలనుకుంటే నాలుగు కోట్లు చెల్లించాలి. అయితే ఈ నిబంధనల ప్రకారం లక్నో జట్టు ఇద్దరు అనామక ఆటగాళ్లు మోహ్ సిన్ ఖాన్, ఆయుష్ బదోని ని రిటైన్ చేసుకోనుంది. వీరితోపాటు నికోలస్ పూరన్, మయాంక్ యాదవ్, రవి బిష్ణోయ్ ని వరుసగా 18, 14, 11 కోట్ల చెల్లించి తీసుకోనుంది. నికోలస్ పూరన్ కు జట్టు సారధ్య బాధ్యతలు అప్పగించాలని నిర్ణయించుకుంది. మార్కస్ స్టోయినిస్ ను రైట్ టు మ్యాచ్ కార్డు ద్వారా అంటిపెట్టుకోనుంది.కొంతకాలంగా పూరన్ టి20లలో అద్భుతంగా ఆడుతున్నాడు. ఏకంగా గేల్ రికార్డులను కూడా బద్దలు కొడుతున్నాడు. బ్యాటర్ గానే కాదు, వికెట్ కీపర్ గానూ పూరన్ సత్తా చాటుతాడు. అందువల్లే రిటైన్ జాబితాలో ఫస్ట్ ప్రయారిటీగా పూరన్ ను లక్నో జట్టు ఎంచుకుందని తెలుస్తోంది. అయితే జట్టు కెప్టెన్సీ నుంచి బయటికి వెళ్లిపోవడం అనివార్యం కావడంతో.. రాహుల్ వేలంలోకి వచ్చే అవకాశం కనిపిస్తోంది. ఒకవేళ అతడు కనుక వేలంలోకి వస్తే దక్కించుకోవాలని.. కెప్టెన్ గా నియమించాలని బెంగళూరు జట్టు భావిస్తోంది. ఎందుకంటే ఈసారి డూ ప్లె సిస్ కు ఉద్వాసన పలకాలని బెంగళూరు యాజమాన్యం నిర్ణయించుకుంది. అందువల్లే అతని స్థానాన్ని రాహుల్ తో భర్తీ చేయాలని భావిస్తోంది. డూ ప్లెసిస్ గత సీజన్లో అంతగా రాణించలేకపోయాడు.

# అదే నా చిన్నప్పటి కల: నితీశ్ రెడ్డి

**అక్షిత ప్రతినిధి :**

ఆస్ట్రేలియాపై ఆడాలనేది తన చిన్నప్పటి కల అని తెలుగు ఆటగాడు నితీశ్ కుమార్ రెడ్డి తెలిపాడు. ప్రతి క్రికెటర్‌కు దేశం తరపున టెస్టు క్రికెట్ ఆడటం గౌరవంగా భావిస్తాడని, తనకు ఇప్పుడు అలాంటి అవకాశం రానుండటం ఆనందంగా ఉందన్నాడు. ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమిన్స్ నాయకత్వంలో ఎస్ఆర్‌హెచ్‌లో ఆడానని, ఇప్పుడు అతడికి వ్యతిరేకంగా బరిలోకి దిగాల్సి ఉంటుందని నితీశ్ చెప్పాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్టుల సిరీస్‌కు నితీశ్ ఎంపికైన సంగతి తెలిసిందే. పేస్ ఆల్‌రౌండర్ లోటును నితీశ్‌తో బీసీసీఐ భర్తీ చేసింది. తాజాగా ఓ జాతీయ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నితీశ్ కుమార్ రెడ్డి మాట్లాడాడు. 'ప్రతి క్రికెటర్‌కు దేశం తరపున టెస్టు క్రికెట్ ఆడటంను గౌరవంగా భావిస్తాడు. నాకు అలాంటి అవకాశం రానుండటం చాలా ఆనందంగా ఉంది. 2024లో నాకు ప్రతిదీ మంచే జరుగుతోంది. ఆ దేవుడికి కృతజ్ఞతలు. తప్పకుండా మంచి ఆల్‌రౌండర్‌గా రాణిస్తాననే నమ్మకం ఉంది. ఆస్ట్రేలియా జట్టుతో ఆడటం ఎప్పుడూ సవాలే. నాకు అక్కడి పరిస్థితులపై అవగాహన ఉంది. చిన్నప్పటి నుంచి ఆసీస్‌పై ఆడాలనే కల ఉంది. ఇప్పుడు అది నెరవేరుతుందనుకుంటున్నా. ఇప్పుడు ఇండియా-%ూ% మ్యాచ్‌పైనే దృష్టి పెట్టా. ఐపీఎల్ ఆసీస్ కెప్టెన్ పాట్ కమిన్స్ నాయకత్వంలో ఎస్ఆర్‌హెచ్‌లో ఆడాను. ఇప్పుడు అతడికి వ్యతిరేకంగా ఆడాల్సి ఉంటుంది' అని నితీశ్ చెప్పాడు. ఐపీఎల్ 2024లో ఎస్ఆర్‌హెచ్ తరపున నితీశ్ రెడ్డి సత్తాచాటాడు. 303 పరుగులు చేసి.. 3 వికెట్లు పడగొట్టాడు. ఐపీఎల్ ప్రదర్శనతో భారత జట్టులో చోటు సంపాదించాడు. ఇటీవల బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌లో అరంగేట్రం చేశాడు. ఇప్పుడు బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ కోసం ఆస్ట్రేలియాకు వెళ్లే భారత టెస్టు జట్టులో చోటు దక్కించుకున్నాడు. ఇప్పటివరకూ 21 ఫస్ట్‌క్లాస్ మ్యాచ్‌లాడిన నితీశ్.. 708 పరుగులు, 55 వికెట్లు తీశాడు.

**ఆస్ట్రేలియా సిరీస్‌కు భారత జట్టు:**

రోహిత్, బుమ్రా, జైస్వాల్, అభిమన్యు ఈశ్వరన్, శుభ్‌మన్, కోహ్లీ, రాహుల్, పంత్, సర్ఫరాజ్, జురెల్, అశ్విన్, జడేజా, సిరాజ్, ఆకాశ్‌దీప్, ప్రసిద్ధ్, హర్షిత్ రాణా, నితీశ్, సుందర్.




# అమ్మకాల ఒత్తిడిలోనే.. పెట్టుబడులకు దూరంగా మదుపరులు

**అక్షిత ప్రతినిధి :**

దేశీయ స్టాక్ మార్కెట్లు వరుస నష్టాల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. దేశ, విదేశీ అననుకూలతల మధ్య మదుపరులు పెట్టుబడులకు దూరంగానే ఉంటున్నారు. ఈ క్రమంలోనే అంతకుముందు వారం ముగింపుతో చూస్తే గత వారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,822.46 పాయింట్లు లేదా 2.24 శాతం పడిపోయి 79,402.29 వద్ద ఆగింది. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ 673.25 పాయింట్లు లేదా 2.70 శాతం పతనమై 24,180.80 దగ్గర ముగిసింది. ఈ క్రమంలో ఈ వారం కూడా అమ్మకాల ఒత్తిడికే అధిక అవకాశాలు కనిపిస్తున్నాయి.ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) రెండో త్రైమాసికానికి (జూలై-సెప్టెంబర్)గాను కార్పొరేట్ కంపెనీలు ప్రకటించే ఆర్థిక ఫలితాలు మునుపటిలాగే మార్కెట్ ట్రేడింగ్‌ను ప్రభావితం చేయనున్నాయి. ఇక గ్లోబల్ స్టాక్ మార్కెట్లు, విదేశీ సంస్థాగత మదుపరుల పెట్టుబడులు, అంతర్జాతీయ పరిస్థితులు, డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ, ముడి చమురు ధరలు ఎప్పట్లాగే ఈసారీ భారతీయ స్టాక్ మార్కెట్ల తీరును నిర్దేశించనున్నాయి. అమ్మకాల ఒత్తిడి కనిపిస్తే నిఫ్టీకి 23,800 పాయింట్ల స్థాయి కీలకమైనదనుకోవచ్చు. దీనికి దిగువన ముగిస్తే 23,600 పాయింట్ల స్థాయిని మద్దతుగా చెప్పుకోవచ్చని అత్యధిక నిపుణుల మాట. అయితే సూచీలు పరుగందుకుంటే ఈ వారం నిఫ్టీ 24,500-24,700 మధ్యకు వెళ్లవచ్చని చెప్తున్నారు.



### గమనిక..

స్టాక్ మార్కెట్ పెట్టుబడులు రిస్క్‌తో కూడుకున్నవి. వివిధ దేశ, విదేశీ పరిణామాలు ట్రేడింగ్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తుంటాయి. కాబట్టి ఇక్కడ ఒడిదొడుకులు చాలా సహజం. పెట్టుబడులు పెట్టే ముందు ఆర్థిక నిపుణుల సలహా తీసుకోవడం, ఆయా సాధనాల డాక్యుమెంట్లను క్షుణ్ణంగా చదువుకోవడం ఉత్తమం. అలాగే పైన పేర్కొన్న సూచనలు విశ్లేషకుల అభిప్రాయం మాత్రమే. దీనికి మా పత్రిక ఎటువంటి బాధ్యత వహించదు. ఎవరి పెట్టుబడులకు వారిదే పూర్తి బాధ్యత. అవగాహన కోసమే ఈ మార్కెట్ పల్స్.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

## బిజినెస్..

# హైదరాబాద్‌లో టీఐసీ అకాడమీ.. అందరికీ అర్థమయ్యే భాషలో ట్రేడింగ్ పాఠాలు

**హైదరాబాద్:**


హైదరాబాద్‌లోని హిమాయత్‌నగర్ హర్మనీ ప్లాజాలో టీఐసీ అకాడమీని ది ఇన్వెస్టర్ కో (టీఐసీ) ఏర్పాటు చేసింది. దీనిని సంస్థ ఫౌండర్లు రక్షత్ గోయెల్, టీఐసీ మాస్టర్ ఫ్రాంచైజీ నిర్వాహకులు విశ్వనాథ్ సామా, అకాడమీ ప్రాంచైజీ నిర్వాహకులు సంజయ్ దోల్వానీ ప్రారంభించారు. అకాడమీలో అందరికీ అర్థమయ్యే భాషలో స్టాక్ మార్కెట్, ట్రేడింగ్ గురించి నేర్పుతారు. ప్రతి ఒక్కరికి ఫైనాన్షియల్ మార్కెటింగ్ ట్రేడింగ్ అందుబాటులో ఉండాలన్న ఏకైక లక్ష్యంతో టీఐసీ అకాడమీని మొదలు పెట్టామని సంస్థ వెల్లడించింది. ఇక్కడ ట్రేడింగ్ నేర్చుకోవచ్చని, ప్రాక్టీస్ చేయొచ్చని, సంపాదించుకోవచ్చని తెలిపింది. ఫైనాన్షియల్ మార్కెట్‌లో ప్రతి వ్యక్తికి నాలెడ్జి, స్కిల్స్, మార్కెట్‌లో సంక్లిష్టతలను అధిగమించి విశ్వాసాన్ని, విజయం సాధించడానికి దారిచూపడమే తమ లక్ష్యమని పేర్కొంది. తమ సొంత క్యాపిటల్‌తోనే ట్రేడింగ్‌పై శిక్షణ ఇస్తామని వెల్లడించింది. పెట్టుబడుల చుట్టూ అలముకున్న అయోమయాన్ని తొలగించి విశాలమైన ఫైనాన్షియల్ మార్కెట్లలో ప్రవేశించడానికి ముందు ఒక పటిష్టమైన తొలి అడుగు వేయడానికి టీఐసీ సహాయపడుతుందని తెలిపింది.



# మనీ భవిష్యత్ అంతా డిజిటల్‌మయమే.. తేల్చి చెప్పిన ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్..

**అక్షిత ప్రతినిధి :**

భవిష్యత్‌లో డిజిటల్ మనీ లావాదేవీలే జరుగుతాయని, ఏ ఒక్కరూ దాని నుంచి తప్పించుకోలేరని ఆర్బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ చెప్పారు. జీ-30 వార్షిక అంతర్జాతీయ బ్యాంకింగ్ సదస్సులో ఆయన మాట్లాడుతూ సీమాంతర చెల్లింపుల కోసం సెంట్రల్ బ్యాంకు డిజిటల్ కరెన్సీల చెల్లింపులకు వసతులు కల్పిస్తూ బహుళ పక్ష సహకారం అవసరం అన్నారు. శనివారం రాత్రి వాషింగ్టన్ డీసీలో జరిగిన సదస్సులో శక్తికాంత దాస్ మాట్లాడుతూ 'వివిధ రూపాల్లో తక్కువ ఖర్చుతో వేగంగా, ఇన్ స్టంటేనియస్‌గా సీమాంతర నిధుల బదిలీకి సీబీడీటీకి అవకాశాలు ఉన్నాయి. ఆ దిశగా ముందడుగు వేసేందుకు అంతర్జాతీయ స్థాయిలో బహుళ పక్ష ఏర్పాట్లు చేసుకోవాల్సి ఉంది' అని అన్నారు.మనీ, చెల్లింపుల భవిష్యత్ పై జరిగిన ప్యానెల్ చర్చాగోష్టిలో శక్తికాంత దాస్ పాల్గొన్నారు. ఈ చర్చాగోష్టిలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్ ఆంద్రూ బైలీ, బీఐఎస్ జనరల్ మేనేజర్ (బ్యాంక్ ఆఫ్ మెక్సికో మాజీ గవర్నర్) అగస్టింగ్ కార్ స్టెన్స్ పాల్గొన్నారు. సీబీడీసీ ప్రమోషన్‌లో, ప్రత్యేకించి డిజైనింగ్‌లో ప్రతి అంశంలోనూ బహుళ పక్ష సహకారం అవసరం అని పిలుపునిచ్చారు. 'వివిధ దేశాల మధ్య సురక్షితంగా, చౌకగా, శరవేగంగా మనీ ట్రాన్స్ ఫర్ చేయడానికి సీబీడీటీ మోడల్‌గా నిలుస్తుంది' అని పేర్కొన్నారు. దాంతోపాటు ఇబ్బందులు పొంచి ఉన్నాయని తెలిపారు. క్యాపిటల్ రాకపోకల్లో అనిశ్చితికి దారి తీయవచ్చునన్నారు. సీబీడీసీ చలామణిలో సమస్యల పరిష్కారానికి సాంకేతిక, వ్యవస్థీకృత పరిష్కార మార్గాలు అవసరం అని చెప్పారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA





# కేజీఎఫ్, కాంతార రికార్డులు బద్దల అవుతాయి

## పుష్ప.2పై డిస్ట్రిబ్యూటర్ వ్యాఖ్యలపై కన్నడీలు ఫైర్

'పుష్ప 2' చిత్రం విడుదల గురించి ఇటీవల హైదరాబాద్‌లో నిర్మాతలు డిస్ట్రిబ్యూటర్స్‌తో కలిసి ఓ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ వేదికపై కన్నడ డిస్ట్రిబ్యూటర్ లక్ష్మీకాంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కన్నడనాట వివాదానికి గురి చేసింది. 'పుష్ప 2 చిత్రాన్ని కేజీఎఫ్, కాంతార రికార్డులు బద్దలయ్యే స్థాయిలో విడుదల చేస్తామని, మాగ్జిమం షోలను ప్లాన్ చేస్తామని వెల్లడించారు. అయితే ఇప్పుడు ఆ మాటే కన్నడిగులకు మండేలా చేసినట్లయింది. తమ రెండు బ్లాక్ బస్టర్ సినిమాలను దాటుతామని చెప్పడంతో కన్నడ సినీ అభిమానులు సోషల్ మీడియాలో అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇతర సినిమాల ఆధిపత్యం మీద అక్కడి నిర్మాతలు కొందరు చాలాకాలంగా గుర్రుగా ఉన్నారు. తెలుగు చిత్రాలైన బాహుబలి, ఆర్ఆర్ఆర్, సలార్ టైంలో వాటికి ఎక్కువ స్క్రీన్లు ఇచ్చి తమకు అన్యాయం చేస్తున్నారంటూ విమర్శలు కూడా చేశారు. అలాగే ఎప్పటి నుంచో డబ్బింగ్ సినిమాల విడుదలను అడ్డుకుంటు వస్తున్నారు. ఇతర భాషా చిత్రాలను కట్టడి చేయాలనే డిమాండ్ అక్కడ కొంత కాలంగా ఉంది. కన్నడ సీనియర్ హీరో రాజ్ కుమార్ ఉన్న కాలంలోనే ఇతర భాషా సినిమాల విడుదలను ఆపేసిన పరిస్థితి. అయితే కొన్నేళ్ల క్రితమే ఆ రూల్స్‌ను తీసేశారు. అప్పటి నుంచి అక్కడ ఏ సినిమా విడుదలైనా కన్నడ వెర్షన్ కంటే ఇప్పటికీ తెలుగు, తమిళం ఒరిజినల్ వెర్షన్లే ఎక్కువ ప్రదర్శనలు జరుగుతున్నాయనే చర్చ నడుస్తోంది. ఈ క్రమంలో తాజాగా పుష్ప 2 కన్నడ డిస్ట్రిబ్యూటర్ లక్ష్మీకాంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలు అగ్గి రాజేసినట్లయింది. నిజానికి డిసెంబర్ మొదటివారంలో పుష్ప 2 మినహా చెప్పుకోదగ్గ కన్నడ సినిమాలేవీ రిలీజ్ లేవు. కానీ కన్నట నాట వారి భాషకు సంబంధించి అక్కడి ప్రజలు పలు సంఘాలు చాలా పర్టిక్యులర్‌గా ఉంటున్నాయి. కర్ణాటకలో ఉండే వారు కచ్చితంగా కన్నడ మాట్లాడాల్సిందేనంటూ ఇటీవలే కొన్ని వార్నింగ్‌లు ఇచ్చిన సంఘటనలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'పుష్ప 2' విడుదలపై కన్నడ సినిమాలను మించి చేస్తాం అనడం మరో రచ్చకు దారి తీశాయి. కన్నడిగుల కోపం పుష్ప-2పై ఎలాంటి ప్రభావం చూపిస్తుందో మరి. అల్లు అర్జున్ హీరోగా సుకుమార్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది.







# హాలీవుడ్ హీరోలకన్నా ధీటుగా మహేష్ బాబు

## రూ.1500 కోట్ల భారీ బడ్జెట్‌తో సినిమా

దర్శక ధీరుడు రాజమౌళి ప్రస్తుతం మహేష్ బాబును హీరోగా పెట్టి పాన్ వరల్డ్ సినిమా తీయబోతున్నారు. దుర్గా ఆర్ట్స్ పతాకంపై డాక్టర్ కె.ఎల్.నారాయణ, ఎస్.గోపాల్ రెడ్డి దీన్ని రూ.1500 కోట్ల భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. హాలీవుడ్ సినిమాలను తలదన్నే రీతిలో రాజమౌళి ఈ సినిమాను తీయనున్నట్లు చెబుతున్నారు. అందుకే మహేష్ బాబును హాలీవుడ్ హీరోలకన్నా ధీటుగా తయారుచేస్తున్నారు. దీనిపై ఇప్పటికే మహేష్ బాబు శిక్షణ తీసుకున్నాడు. ప్రస్తుతం రాజమౌళి ఏఐ నేర్చుకుంటున్నారు. తాను నేర్చుకుంటున్న విషయాలను తన టీంతో పంచుకుంటున్నారు. ఆ రెండు సినిమాలు బాగా నచ్చాయి ఏ దర్శకుడికైనా ఒక హీరోకు సంబంధించిన సినిమాల్లో అన్నీ నచ్చాలనే నిబంధన లేదు. కొన్ని సినిమాలు కచ్చితంగా నచ్చుతాయి. అలా రాజమౌళికి మహేష్ బాబు సినిమాల్లో బాగా నచ్చినవి రెండు ఉన్నాయి. అవి ఒక్కడు, పోకిరి. ఈ రెండు సినిమాల్లో మహేష్ బాబు తనను తాను కొత్తగా చూపించుకున్నారని, ఈ సినిమాల్లో కొత్తగా కనిపించాడని ఓ ఇంటర్వ్యూలో రాజమౌళి చెప్పారు. వీటిల్లో సరికొత్త మహేష్ బాబును చూశానని, ఏ పాత్రనైనా అవలీలగా పోషింగల సత్తా మహేష్ బాబుకు ఉందని ఆయన కొనియాడారు. "650 రోజుల నుంచి ఒకే థియేటర్‌లో ఆడుతున్న జూనియర్ ఎన్టీఆర్ సినిమా" సంక్రాంతికి ప్రెస్ మీట్ మహేష్ బాబు అభిమానులు రాజమౌళి ఎటువంటి అప్ డేట్ ఇవ్వడంలేదంటూ విసుగ్గా ఉంటున్నారు. అయితే సంక్రాంతికి ప్రెస్ మీట్ పెట్టి సినిమాకు సంబంధించిన వివరాలు తెలియజేసే అవకాశం ఉందంటున్నారు. ఆఫ్రికన్ అడవుల్లో సినిమా తీయనున్నారని, ఫారెస్ట్ అడ్వెంచర్ గా సినిమా రూపుదిద్దుకోబోతోందని, ఇంతవరకు హాలీవుడ్ లో కూడా రానివిధంగా ఈ సినిమాను రాజమౌళి పట్టాలెక్కించబోతున్నారని తెలుస్తోంది. ఈ సినిమా విజయం సాధిస్తే మహేష్ బాబు హాలీవుడ్ హీరో అయినట్లేనని, ఇంగ్లిషు సినిమాలే చేస్తారని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. ఈ సినిమా తర్వాత మహేష్ బాబు ఎటువంటి నిర్ణయం తీసుకుంటాడా? అనేదే అత్యంత ఉత్కంఠగా సినీ పరిశ్రమలోను, అభిమానుల్లో నెలకొంది.

# విడాకులు తీసుకున్న వ్యక్తితో హీరోయిన్ నిశ్చితార్థం

తమిళనాడులో జయం రవికి మంచి క్రేజ్ ఉంది. జయం రవి నుంచి సినిమా వస్తుందంటే మినిమమ్ గ్యారెంటీ ఉంటుందనే విధంగా ఆయన పేరు సంపాదించుకున్నారు. అయితే జయం రవి వైవాహిక జీవితం గురించి గత కొద్ది రోజులుగా అనేక రూమర్స్ వైరల్ అయ్యాయి. జయం రవి ఆర్తిని ప్రేమ వివాహం చేసుకున్నారు. ఈ జంటకు ఇద్దరు కుమారులు కూడా ఉన్నారు. అయితే వీరిద్దరి మధ్య అభిప్రాయభేదాలు రావడంతో విడిపోవాలని చూస్తున్నారని,విడాకుల కోసం కోర్టును కూడా ఆశ్రయించినట్లు పుకార్లు వచ్చాయి. ఈ పుకార్లను నిజం చేస్తూ ఈ జంట విడాకులు తీసుకున్నారు. అధికారికంగా తాము విడిపోతున్నట్టు జయం రవి తెలిపారు.



# సాయి ధరమ్ తేజ కేరీర్‌లో బిగ్ ప్రాజెక్టు

విరూపాక్ష వంటి బ్లాక్‌బస్టర్ చిత్రం తర్వాత మెగా సుప్రీమ్ హీరో సాయి ధరమ్ తేజ్ నటిస్తోన్న కొత్త చిత్రం షూటింగ్ శరవేగంగా జరుగుతున్న విషయం తెలిసిందే. రోహిత్ కెపి దర్శకత్వం వహిస్తోన్న ఈ సినిమాను హనుమాన్ వంటి భారీ చిత్రాన్ని అందించిన నిర్మాతలు కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌పై ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్‌ను హై బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు.





# మీకేంటీ బాధ...బాడీ షేమింగ్‌పై మండిపడ్డ అలియాభట్

బాడీ షేమింగ్ ఫిల్మ్ ఇండస్ట్రీకి కొత్తేమీ కాదు. తరచూ ఎవరో ఒకరి మీద బాడీ షేమింగ్ కామెంట్స్ వస్తూనే ఉంటాయి. తాజాగా బాలీవుడ్ క్యూటీ ఆలియాభట్ ఈ సమస్యను ఎదుర్కొంటోంది. ఆమెకు కాస్మోటిక్ సర్జరీ ఫెయిల్ అయిందంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. ఈ మధ్యన ఆమె నవ్వితే మూతి వంకర పోతుందని కొన్ని కామెంట్లు సోషల్ మీడియాలో కనిపిస్తున్నాయి. ఆమె మాట్లాడుతున్నప్పుడు కూడా ముఖం తేడాగా కనిపిస్తోందని కొంతమంది విమర్శలు చేస్తున్నారు. సోషల్ వీడియాలో తనను ట్రోల్ చేస్తున్న వారిపై ఆలియా మండిపడ్డారు. తన లుక్స్ గురించి కామెంట్ చేస్తున్న వారి కోసం ఆలియా ఓ పోస్ట్ పెట్టింది. "కాస్మెటిక్ కరెక్షన్ లేదా సర్జరీ చేయించుకునే ఎవరి గురించి మాట్లాడను, జడ్జ్ చేయను.

# ఆ 'జ్ఞాపకాలు' పదిలం

## - సోమశిలలో మిర్యాలగూడ ప్రభుత్వ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

## - ఆడి, పాడిన అలనాటి మిత్రులు





**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఒక వైపు ప్రకృతి అందాలు.. మరోవైపు సప్త నదుల కలయికల పరవళ్లు ఈ రెండింటి నడుమ ఏదో తెలియని భావోద్వేగ వాతావరణం, ఎందుకంటే, అది అలనాటి మిత్రుల కలయిక, అందుకే ఆ భావోద్వేగం, ఎక్కడో పుట్టి, ఎక్కడో పెరిగి, ఇక్కడే కలిశాం అంటూ కళాశాలలో చెట్టాపట్టాలు వేసుకొని తిరిగిన మిత్రులు ముచ్చటగా మూడోసారీ సోమశిలలో కలుసుకున్నారు. ఏదో తెలియని ఆనందం. కళాశాల దశ అంటే యుక్త వయస్సు కదా! అప్పుడు చేసిన చిలిపి పనులు, అల్లరి చేష్టలు, గిల్లికజ్జాలు.. వీటికి తోడు ఉపాధ్యాయుల మందలింపులు ఒకటేమిటి.. అన్నీ మరుపురాని జ్ఞాపకాలే, అందుకే ఆ జ్ఞాపకాలు ఎప్పటికీ పదిలం, ఆ జ్ఞాపకాలు మదిలో మెదులుతుండగా చాలా కాలం తర్వాత పాత మిత్రులను కలుసుకునేందుకు మళ్లీ వస్తున్నారు. ఈ ప్రదేశానికి వస్తున్న ప్రతి ఒక్కరిలోనూ ఏదో తెలియని ఆనందం. దీంతో ఒకరికి ఒకరు ఆత్మీయ పలకరింపులు, అభిమానపు ఆలింగనాలు ఇవన్నీ మిర్యాలగూడ ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 1987-89బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో కనిపించిన అద్భుత దృశ్యాలు. మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 1987-89 బ్యాచ్ ఇంటర్మీడియట్ విద్యార్థులు ఆదివారం సోమశిలలో కలుసుకున్నారు. గతంలో రెండు సార్లు కలిశారు. ఇది తృతీయ వార్షికోత్సవం. ఈ సందర్భంగా ఆడి, పాడి ఆనందోత్సవాల మధ్య గడిపారు. అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ప్రస్తుతం చేస్తున్న పనులు, హెరీదాలో పాటు పరిచయం చేసుకున్నారు. అనంతరం సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బూర సైదులు, మెరుగు చంద్రమోహన్, జానయ్య, ఆజం ఖాన్, తన్నీరు శ్రీనివాస్, రంగా ప్రసాద్, అరుణ, శ్రీదేవి, నాగమణి, పద్మజ, వి. పద్మ, రమేష్, యాదగిరి, వెంకటమ్మ, లలిత, వినోద, మంజుల, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మృతుని ఆచూకీ లభ్యం

**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి.**



25వ తారీకు పొనుగోడు రిజర్వాయర్ లో దొరికిన మృతదేహం యొక్క ఆచూకీ లభించింది. గరిడేపల్లి ఎస్సై సిహెచ్ నరేష్ అందించిన వివరాల ప్రకారం పెద్దదేవలపల్లి గ్రామానికి చెందిన బోళ్ళ శంకర్ తండ్రి వెంకటయ్య, వయస్సు 25 సం.లుగా గుర్తించడం జరిగింది. కాగా మృతుడు పెద్ద దేవులపల్లి హెచ్ పి పేట్రోల్ బంక్లో పని చేసేవాడు. 23-10-24 నాడు సాయంత్రం సమయంన ఇంట్లో నుండి బయిటికి వెళ్ళినాడని, తన బావ పిట్టల వెంకన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది.

# పొంగులేటికి బర్త్ డే విషెస్

## చిన్న పత్రికల సమస్యలు పరిష్కరిస్తా

## సంఘాల నేతలతో మాట్లాడతా

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

సమాచార పౌర సంబంధాల శాఖ, రెవిన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకుని తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బర్త్ డే విషెస్ చెప్పారు. సోమవారం సెక్రటేరియట్ లోని మంత్రి ఛాంబర్ లో యూనియన్ నేతలు పలువురు కలిసి బర్త్ డే శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా చిన్న పత్రికలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను మంత్రి దృష్టికి తేగా ఆయా అంశాల పరిష్కారానికి యూనియన్ నేతలతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అండ్ మ్యాగజైన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి యాతాకుల అశోక్, ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు, జర్నలిస్ట్ యాంటి అటాక్స్ కమిటి సభ్యులు దాస్ మాతంగి,యూనియన్ నాయకులు బొమ్మపాల వెంకటయ్య, షేక్ అహ్మద్ అలీ, కొమర్రాజు శ్రీనివాసులు, కోటగిరి చంద్రశేఖర్, జాన్ షహీద్ తదితరులు పాల్గొన్నారు.




# గ్రంథాలయాలతో విజ్ఞానం

# ..ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. సోమవారం నవచేతన బుక్ సమితి సంచార గ్రంథాలయ వాహనాన్ని స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఒక అంధుడి చేత స్థానిక ఎన్ఎస్పి ఎంఆర్సిఆర్ స్మారక గ్రంథాలయం ముందు ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని మనిషినిచైతన్యవంతులుగా, విజ్ఞానవంతులుగా చేస్తాయని అన్నారు. కార్యక్రమంలో మట్టి మనిషి వేనపల్లి పాండురంగారావు, మాజీ సర్పంచ్ చల్ల అంజిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శులు ఎండి సయ్యద్, ధీరావత్ లింగానాయక్ దళిత సంఘం నాయకులు వలపట్ల వెంకన్న సిపిఐ నాయకులు పోలేపల్లి ఉదయ్ కుమార్ పాల్గొన్నారు.

# నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత

## అమితాబ్ బచ్చన్‌పై చిరంజీవి పొగడ్తలు

## చిరంజీవికి అక్కినేని పురస్కారం అందచేత

## అమితాబ్ చేతుల మీదుగా అవార్డు ప్రదానం





**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నా గురువు, నా మెంటార్, నా స్ఫూర్తిదాత అమితాబ్ బచ్చన్ అంటూ..ఆయనకు అగ్ర నటుడు మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. నాకు ఎప్పుడు ఏ మంచి జరిగినా, నాకు ఎప్పుడైనా అవార్డు వచ్చినా ఆయన నుంచే తొలుతగా నాకు శుభాకాంక్షలు వస్తాయని గుర్తుచేసుకున్నారు. కొన్నిసార్లు ఇలా వచ్చి ఆశీర్వదిస్తుంటారు. ఆయన లాంటి బిగ్ స్టార్ నాకు ఈ అవార్డు ప్రదానం చేయడం ఆనందదాయకం అని ప్రముఖ కథానాయకుడు చిరంజీవి అన్నారు. ఏఎన్నార్ జాతీయ పురస్కారాన్ని ప్రముఖ నటుడు అమితాబ్ బచ్చన్ చేతుల మీదుగా అందుకున్న తర్వాత చిరంజీవి మాట్లాడారు. అన్నపూర్ణ స్టూడియలో అట్టహాసంగా అవార్డు ప్రదానోత్సవం జరిగింది. ఈ క్రమంలో ఏఎన్నార్, అమితాబ్‌తో తన అనుబంధం గురించి చెప్పుకొచ్చారు. పద్మ భూషణ్ అవార్డు వచ్చినప్పుడు నన్ను సినిమా పరిశ్రమ సన్మానించింది. ఆ సమయంలో అమితాబ్ నా గురించి 'చిరంజీవి కింగ్ ఆఫ్ ఇండియన్ సినిమా' అని చెప్పారు. ఆ మాటలు విన్నాక నాలో చిన్న వణుకు కనిపించింది. నా నోట మాట రాలేదు. నా మనసు అమితానందంతో నిండిదిపోయింది. ఆ రోజు ఆయనకు ధన్యవాదాలు సరిగా చెప్పానో లేదో గుర్తులేదు. అప్పుడు నా పరిస్థితి అలాంటిది. ఇండియన్ సినిమాకి బాద్‌షా, షెహన్ షా, చక్రవర్తి అయిన అమితాబ్ బచ్చన్ నోటి నుంచి ఆ మాటలు రావడం అంటే ఎంత పెద్ద విషయమో కదా. ఆయన మాటలు నన్ను ఎంతో ప్రోత్సాహం ఇచ్చాయి. ఆయన మాటలు నాకు ఎంతో విలువైనవని చిరంజీవి చెప్పారు. నేను 1990లో హిందీలో తొలి సినిమా (ప్రతిబంధ్) చేసినప్పుడు అమితాబ్‌కు చూపించాను. ఆయన సినిమా చూస్తున్నంతసేపూ చాలా ఆందోళనగా ఉన్నాను. ఆయనకు నచ్చుతుందో లేదో అని అనుకుంటూ ఉన్నా. సినిమా అయ్యాక ఆయన వచ్చి 'శక్తివంతమైన నటన నీది, సమాజానికి అవసరమైన సినిమా ఇది' అని మెచ్చుకున్నారు. ఆ మాటలు నాకు ఎంతో శక్తినిచ్చాయి. ఆ సమయంలో నేను పిల్లాడిని అయిపోయి ఆయన మాటలకు సంతోషించాను. నా కెరీర్ ప్రారంభం నుంచి ఆయన నన్ను ప్రోత్సహిస్తున్నారు. ఆయన 70వ జన్మదినం సందర్భంగా ఆయన ఇంటికి వెళ్లినప్పుడు, మా ఇంట్లో శుభకార్యాలకు వచ్చినప్పుడు ఆయన నాపై ఎంతో ప్రేమ చూపిస్తారని తెలిపారు. 'సైరా'లో నా గురువు పాత్ర కోసం అమితాబ్ బచ్చన్‌ను ఎలా సంప్రదించాలా? అని సినిమా టీమ్ ఆలోచిస్తుండగా.. నేను ఆయనకు ఓ మెసేజ్ చేశాను. ఆయన నుంచి రిప్లయ్ రాకపోతే అక్కడితో ఆ ప్రయత్నం ఆపేద్దాం అనుకున్నాను. కానీ ఆయన వెంటనే రెస్పాండ్ అయ్యారు. దాంతో నేను సినిమాలో పాత్ర కోసం చెప్పాను. సినిమాలో మీరు నాకు గురువుగా నటించాలి అని కోరాను. దానికి ఆయన 'నేను చేస్తాను' అని చెప్పారు. మీ కోసం ఎలాంటి ఏర్పాట్లు చేయాలి అని అడిగాను. దానికి ఆయన 'నా గురించి ఎలాంటి ప్రత్యేక ఏర్పాట్లు చేయనక్కర్లేదు. నేను నా గురించి చూసుకుంటాను' అని చెప్పారు. అదీ ఆయన గొప్పతనం. సినిమా ఆఖరి రోజు 'ఫార్మాలిటీస్' (పారితోషికం) గురించి మొహమాటపడుతూ అడిగాను. దానికి ఆయన 'ఫార్మాలిటీస్ ఏమీ అక్కర్లేదు. నువ్వు నా స్నేహితుడివి. నీ మీద ప్రేమాభిమానాలతో ఈ సినిమా చేస్తున్నాను. నన్ను ఇన్సల్ట్ చేయొద్దు' అని అన్నారు. అది ఆయన నా మీద చూపించే అభిమానం అని 'సైరా' రోజుల్ని గుర్తు చేసుకున్నారు చిరంజీవి. అమితాబ్ నుంచి నేను చాలా విషయాలు నేర్చుకున్నాను. అందరి ముందు నా మనసు లోతుల్లోంచి చెబుతున్న మాటలు ఇవి. నేను మీకు ఏమి తిరిగి ఇవ్వగలను. మీకు ధన్యవాదాలు చెప్పడం తప్ప. మీకు ఆ దేవుడు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం ఇవ్వాలని కోరుకుంటున్నాను అని చెప్పారు. అయితే ఇంటికి వెళ్లినప్పుడు మా నాన్న సినిమాలు చూసి పొగుడుతారేమో అని అనుకునేవాణ్ని. మా నాన్నకు నటన అంటే చాలా ఇష్టం. అలాంటి మా నాన్న నన్ను ఎందుకు పొగడరు అనిపించేది. ఓ రోజు ఇంటికి వెళ్లినప్పుడు నా కవర్ పేజీలతో కొన్ని పుస్తకాలు చూస్తున్నారు. నేను వెళ్లేసరికి తీసి పక్కన పడేశారు. 'ఫొటోలు బాగున్నాయిరా' అని ఓ మాట అంటారేమో అని అనుకున్నాను. కానీ ఆయన అలా అనలేదు. లోపలకు అమ్మ దగ్గరకు వెళ్లి.. 'ఏంటమ్మా నాన్న ఎప్పుడూ నా గురించి ఓ మాట అనరు, బాగుందని కూడా చెప్పరు' అని అడిగాను. బయట రచ్చ ఎంత గెలిచినా సరే.. ఇంట గెలవడం లేదు అనిపిస్తోంది అని అన్నాను. దానికి అమ్మ 'లేదురా నాన్న చాలా పొగుడుతారు. ఏం చేశాడు నా కొడుకు, అదరగొట్టేశాడు' అని అంటుంటారు అని చెప్పింది. మరి నా దగ్గర ఆ మాటలు అనొచ్చు కదా అని అమ్మను అంటే 'బిడ్డల్ని తల్లిదండ్రుల్ని పొగడకూడదు. అది వారికి ఆయుక్షీణం అని అమ్మ చెప్పింది అని చిరు తెలిపారు. సినిమా పరిశ్రమలో నేను తొలుత రచ్చ గెలిచాను. నా ఇల్లు అనుకునే పరిశ్రమలో నాకు ఆ అవకాశం టాలీవుడ్ వజ్రోత్సవాల సమయంలో వచ్చింది. లెజండరీ పురస్కారం ప్రదానం చేయబోయారు. ఆ సమయంలో చాలా ఆనందమేసి ధన్యుణ్ని అనుకున్నా. కానీ ఆ రోజు కొన్ని ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో కొందరు హర్షించని ఆ సమయంలో ఆ పురస్కారాన్ని తీసుకోవడం సముచితం అనిపించలేదు. అందుకే ఆ రోజు ఆ అవార్డుని ఓ క్యాప్సుల్ బాక్స్‌లో పడేసి.. నాకు అర్హత ఎప్పుడు వస్తుందో అప్పుడు తీసుకుంటాను అని చెప్పాను. అంటే ఆ రోజు నేను ఇంట గెలవలేదు. ఈ రోజు ఏఎన్నార్ అవార్డును అందుకున్న రోజున ఇప్పుడు అనిపిస్తోంది.. 'నేను ఇంట గెలిచాను.. రచ్చ గెలిచాను' అని. అందుకే ఈ పురస్కారం గురించి చెప్పడానికి నాగార్జున, వెంకట్ ఇంటికి వచ్చినప్పుడు నేను చాలా ఆనందించాను. నాకు పద్మభూషణ్, పద్మ విభూషణ్, గిన్నిస్ బుక్‌లో స్థానం.. ఇలాంటివి ఎన్ని వచ్చినా ఈ అవార్డు విషయంలో నా భావోద్వేగం వేరుగా ఉంది. నా వాళ్లు నన్ను గుర్తించి నాకు అవార్డు ఇస్తుండటం నాకు గొప్ప విషయంగా అనిపించింది. అందుకే నాగార్జునతో ఇది నాకు అన్ని పురస్కారాలకు మించిన అవార్డు అని చెప్పా. ఇదే మాట స్టేజీ మీద చెప్పాలి అనుకున్నాను. బండిలో వెళ్తుండగా.. బస్సుకు దారిచ్చే క్రమంలో తిరగబడింది. మొత్తంగా పొలంలో బండి సహా అమ్మ, నాన్న తిరగబడ్డారు. దీంతో తిరిగి ఇంటికి వెళ్లిపోదాం' అని నాన్న అంటే.. 'లేదు లేదు నేను సినిమాకు వెళ్లాల్సిందే' అని పంతం పట్టి సినిమా చూసింది. అంత పిచ్చి అమ్మకు సినిమాలంటే.. అందులోనూ నాగేశ్వరరావు సినిమాలు అంటే మరీ అభిమానం అని చిరు చెప్పారు. నాగేశ్వరరావు అంటే అమ్మకు ఉన్న అభిమానం.. రక్తం ద్వారా నాకు వచ్చిందేమో అనిపిస్తుంటుంది. ఆయన డ్యాన్సలు అంటే నాకు చాలా ఇష్టం. ఆయన సినిమాల్లో పాటలు వస్తే చూస్తూ, అనుకరిస్తూ డ్యాన్సలు వేసేవాణ్ని. అలాంటి ఏఎన్నార్‌గారు నా గురించి గొప్పగా మాట్లాడారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## లక్ష్యాలను అధిగమించాలి



వార్త 8లో

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
15th Anniversary



# తెలంగాణ దిక్సూచి

మంగళవారం, 29 అక్టోబర్ 2024 పేజీలు : 8

# భవిష్యత్ పాలనకు పల్లెల అధ్యయనం



## కలెక్టర్ నారాయణ రెడ్డి

వార్త 2లో

భవిష్యత్తు పరిపాలనలో అఖిల భారత సర్వీసులు, కేంద్ర సర్వీసుల అధికారులకు గ్రామాల అధ్యయనం బాగా ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అఖిలభారత సేవలు, కేంద్ర సర్వీస్ లకు సంబంధించిన అధికారుల బృందం ఈనెల 21 నుండి 28 వరకు నల్గొండ జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనానికి వచ్చిన విషయం తెలిసిందే.



## ఘనంగా అయినాల గోవిందరావు పదవి విరమణ

వార్త 8లో



## బోయిన వేణుస్వామి ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదిన వేడుకలు

వార్త 8లో

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించండి



రామన్నపేట అక్షిత ప్రతినిధి

ప్రభుత్వ విద్యారంగాన్ని సంస్కరించడంలో కీలకంగా ఉన్న, ప్రశ్నించే గొంతుక అలుగుబెల్లి నర్సిరెడ్డిని ఎమ్మెల్సీగా మరోసారి గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కంచి రవికుమార్ కోరారు. సోమవారం మండలంలోని వివిధ ఉన్నత పాఠశాలల్లో, జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ, జనంపల్లి రెసిడెన్షియల్ పాఠశాలల్లో జరిగిన ఎమ్మెల్సీ ప్రచార కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సిలివేరు అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి మంకాల కుమారస్వామి, సీనియర్ నాయకులు మట్టారెడ్డి, త్రివేణి ప్రసాద్ పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

-19వ డివిజన్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల

వార్త 2లో





## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి :కలెక్టర్ క్రాంతి వల్లూరు

వార్త 8లో

# భవిష్యత్ పాలనకు పల్లెల అధ్యయనం

## కలెక్టర్ నారాయణ రెడ్డి





**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

భవిష్యత్తు పరిపాలనలో అఖిల భారత సర్వీసులు, కేంద్ర సర్వీసుల అధికారులకు గ్రామాల అధ్యయనం బాగా ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు.డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో అఖిలభారత సేవలు, కేంద్ర సర్వీస్ లకు సంబంధించిన అధికారుల బృందం ఈనెల 21 నుండి 28 వరకు నల్గొండ జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాలలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అధ్యయనానికి వచ్చిన విషయం తెలిసిందే. కాగా సోమవారంతో వీరి అధ్యయనం ముగియగా, జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ను కలిసి వారి అధ్యయన అనుభవాలను కలెక్టర్ తో పంచుకున్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి మాట్లాడుతూ ఐఏఎస్, ఐపీఎస్, మరియు ఇతర కేంద్ర సర్వీసుల ఉద్యోగాలలో శిక్షణ పొందే అధికారులకు గ్రామస్థాయిలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అధ్యయనం చేయడం వారు సర్వీస్ లో ఉన్నంతకాలం మర్చిపోలేని అనుభూతిగా మిగులుతుందని తెలిపారు. వారి అధ్యయనంలో అనుభవాలను విన్న ఆనంతరం ఆయన ప్రజల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు.ముఖ్యంగా పేద ప్రజల సంక్షేమంలో భాగంగా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నాయని వాటిలో రాష్ట్ర ,కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రజలకు ఆహార భద్రత కల్పించడంలో భాగంగా దారిద్రరేఖకు దిగనున్న వారికి బియ్యం పంపిణీ చేయడం జరుగుతున్నదని, రాష్ట్ర ప్రభుత్వం రూపాయికె కిలో బియ్యాన్ని ఇస్తున్నదని, జనవరి నుండి సన్నబియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు.భూములకు సంబంధించి గతంలో ధరణి పోర్టల్ ఉండేదని, రికార్డులు సరైనవిగా లేకపోవడం వల్ల లోప భూఇష్టం కారణంగా నూతన ప్రభుత్వం కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురాబోతున్నట్లు తెలిపారు. నల్గొండ జిల్లాలో దేవరకొండ, నందికొండ మున్సిపాలిటీలు నూతనంగా వెలిసిన మున్సిపాలిటీలు అయినప్పటికీ నందికొండ మున్సిపాలిటీ పరిధిలో ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు యాజమాన్య హక్కులు లేవని ,వాటిని క్రమబద్ధీకరించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నట్లు వెల్లడించారు. మండల స్థాయిలో రెవెన్యూ వ్యవస్థ లేదని, తాసిల్దార్ ఆన్లైన్ ద్వారా భూముల అంశాలను పరిశీలిస్తున్నారని తెలిపారు.ఎంపీడీవో ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు, తహసిల్దార్ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యక్రమాలు జరుగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం గ్రామపంచాయతీకి పంచాయతీ కార్యదర్శి అన్ని అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ఇతర అంశాలను చూసే వ్యక్తిగా ఉంటున్నారని వెల్లడించారు. గ్రామంలో వైద్య ఆరోగ్య విషయాలను అంగన్వాడి, ఆశ కార్యకర్తలు చూస్తుండగా, విద్య లో భాగంగా ప్రతి గ్రామంలో పాఠశాల హెడ్మాస్టర్ , ఉపాధ్యాయులు ఉంటారని, గ్రామపంచాయతీ నోడల్ ఏజెన్సీగా ఉంటుందని తెలిపారు. ఎవరైనా మహిళ గర్భవతి అయినప్పటి నుండి ప్రసవానంతరం బిడ్డకు ఆరు సంవత్సరాలు వచ్చే వరకు ప్రభుత్వమే వారి ఆరోగ్య సంరక్షణ బాధ్యతను తీసుకుంటుందని, బిడ్డకు వ్యాక్సినేషన్ సైతం ఇస్తుందని తెలిపారు. ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా రక్షిత మంచినీటిని ప్రభుత్వం అందిస్తున్నదని ,ప్రతి మనిషికి ప్రతిరోజు 100 లీటర్ల రక్షిత మంచినీరు అందించేలా మిషన్ భగీరథ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు.వ్యవసాయంలో భాగంగా రైతు భరోసా , రైతు బీమా పథకాలు మంచి పథకాలని, రైతు భరోసా కింద ఎకరాకు పదివేల రూపాయలు ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉందని, అలాగే కౌలు రైతులకు సైతం ఇచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నదని తెలిపారు. రైతు బీమా కింద ఎవరైనా రైతు చనిపోతే 10 ,15 రోజుల్లోనే చనిపోయిన రైతు కుటుంబానికి 5 లక్షల రూపాయల బీమాను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. వీటితోపాటు గ్రామ ,మండల స్థాయిలో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నదని ఆయన కేంద్ర సర్వీసుల బృందం అధికారులకు వివరించారు. స్థానిక సంస్థల అతను కలెక్టర్ టి. పూర్ణచంద్ర, జిల్లా పరిశ్రమల శాఖ జాయింట్ డైరెక్టర్ కోటేశ్వరరావు, జెడ్పి సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, డి ఆర్ డిఓ శేఖర్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజకుమార్, నల్గొండ ఇన్చార్జి ఆడియో శ్రీదేవి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్, ఇతర అధికారులు ఈ కార్యక్రమం పాల్గొన్నారు. గ్రామాల అధ్యయనానికి వచ్చిన అధికారులను జిల్లా కలెక్టర్ శాలువ, జ్ఞాపికలతో సన్మానించారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

**-మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**-19వ డివిజన్ లో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖా మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు.సోమవారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 19వ డివిజన్ ఏకలవ్య నగర్, బోనకల్ రోడ్ నెంబర్-7 నందు టియుఎఫ్ ఐడిసి నిధులు ఒక కోటి 55 లక్షలతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత జౌళి శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని లెవెలింగ్ సరిగ్గా ఉండాలని అన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడవద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు నగర మేయర్ పునుకొల్లు నీరజ, నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య ఆర్డీఓ గణేష్ 19వ డివిజన్ కార్పొరేటర్ చామకూరి వెంకట నారాయణ కార్పొరేటర్ కమర్తపు మురళీ మునిసిపల్ ఇఇ కృష్ణలాల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నాగయ్య కుటుంబానికి చేయూత

## రూ.1,24,300లు ఇచ్చిన జర్నలిస్టులు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతూ మరణించిన ప్రెస్ ఫోటోగ్రాఫర్ పి.నాగయ్య కుటుంబానికి మిర్యాలగూడ మండలం ఆవంతిపురం గ్రామంలో మిర్యాలగూడ జర్నలిస్టులు రూ.1,24,300లు ఆయన కుటుంబానికి సోమవారం అందజేశారు. అదేవిధంగా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు శ్రీనివాస్ సహకారంతో రెండు క్వింటాల్ల బియ్యాన్ని సహాయం కోరగా అందించేందుకు అంగీకరించారు. నాగయ్య కుటుంబానికి ఆర్థిక భరోసా అందించిన ప్రతి ఒక్కరికి కుటుంబ సభ్యులు జర్నలిస్టులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు హమీద్, కె.నాగయ్య, అస్లాం ,అయబ్, నాజీముద్దీన్, అశోక్, ప్రభ వెంకన్న, నరేందర్ రెడ్డి, మంద సైదులు, లక్ష్మణ్, యాదగిరి, బి.మట్టయ్య, ఎ.రమేష్, పి.బాలాజీ, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# డంపింగ్ యార్డ్ సమస్య పరిష్కరించాలని కార్మిక సంఘాల వినతి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కాంట్రాక్ట్,ఔట్సోర్సింగ్ కార్మిక సంఘాల సమైక్య ఐ ఎన్ టీ యూ సి, ఓ ఎస్ జె ఏ సీ,టీ ఎం ఆర్ పి ఎస్, టీ ఎం ఈ డబ్ల్యూ , జె ఏ సి ప్రభుత్వ సంఘాల జేఏసీ రాంపూర్ లోని డంపింగ్ యార్డ్ ను సందర్శించారు. గత కొంతకాలంగా మహానగర పాలక సంస్థ లో పనిచేయుచున్న డ్రైవర్ లందరూ డంపింగ్ సమస్య విషయం వెహికల్ రిపేర్ విషయంలో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలియపరచడంతో రాంపూర్ డంపింగ్ యార్డ్ ను బాలసముద్రంలోని మెకానిక్ షెడ్ ను సందర్శించడం జరిగినది. రాంపూర్ లో ఉన్న 33 ఎకరాల స్థలంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారు .ఆరు ఏకరాలలో స్థలంలో 66 డివిజన్ల చెత్తను పోస్తున్నారు మిగతా 27 ఎకరాల స్థలం శుద్ధి కోసం తీసుకున్నారని సంబంధిత డ్రైవర్ యూనియన్ నాయకులు దీర్ఘకాలిక సమస్యలను త్వరగా పరిష్కరించాలని కమిషనర్ ని కలిశారు. ఈ కార్యక్రమంలో బోట్ల బిక్షపతి, వేల్పుల ధర్మరాజు, పుల్ల రమేష్, పాశం రవి యాదవ్, మేకల దేవేందర్ ప్రసాద్ యాదవ్, శ్రీకాంత్, రాజేందర్, పైడయ్య, భైరబోయిన గట్టయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ప్రజలకు మౌలిక వసతులు కల్పించాలి..

గత ప్రభుత్వం డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చింది గాలికి వదిలేసింది ఈ ప్రభుత్వమైన పట్టించుకోని ప్రజలకు సౌకర్యాలు కల్పించాలి..

డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉన్న ప్రజలకు సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ కు వినతిపత్రం అందజేత..

సిఐటియు దుండిగల్ గండి మైసమ్మ మండల కన్వీనర్ బొడిగె .లింగస్వామి.

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**





దుండిగల్ పురపాలక పరిది గండి మైసమ్మ లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వివిధ సమస్యల మీద దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కే. సత్యనారాయణ రావు కి సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ బొడిగె లింగస్వామి మాట్లాడుతూ ఇక్కడి ప్రజలు మంచినీటి సమస్యతో చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు మంచినీళ్ల కోసం ప్రజలు చాలా డబ్బులు ఖర్చు పెట్టి కొనుక్కోవాల్సి వస్తుందని అన్నారు ఇక్కడ ప్రజలకు ఉపాధి లేక చాలా ఇబ్బందులు పడుతూ ఉంటే అదనంగా మంచినీళ్ల కోసం డబ్బులు ఖర్చు చేయవలసి వస్తుందని ఇది చాలా భారంగా ఉందని తెలిపారు ఇక్కడ ప్రజలకు ఉపాధి అవకాశాలు లేకఇప్పటికేచాలా.బాధపడుతున్నారు కావున తక్షణమే మంచినీటి సమస్యను పరిష్కారం చేయాలని కోరారు అదేవిధంగా మెయిన్ రోడ్ నుండి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు వీధిలైట్లు లేక చిమ్మ చీకట్లో ప్రజలు ముఖ్యంగా మహిళలు రావాలంటే చాలా భయంగా రావాల్సి వస్తుంది దారి మధ్యలో ఆకతాయిలు మహిళలను ఇబ్బందులు పెడుతున్నారని తక్షణమే వీధిలైట్లు ఏర్పాటు చేయాలని కోరారు అదేవిధంగా పారిశుధ్యం బాగు చేయాలని రేషన్ షాప్ ను ఏర్పాటు చేయాలని అంగన్వాడి కేంద్రం బస్తీ దావకాన ఏర్పాటు చేయాలని డబల్ బెడ్ రూమ్ ప్రజలకు ఉచితంగా కరెంటు ఇవ్వాలని కోరారు.ఇక్కడున్నటువంటి షాపులను డబుల్ బెడ్ రూమ్ వాసులకే కేటాయించాలని తెలిపారు ఈ సమస్యలన్నీ తొందర్లోనే పరిష్కారం చేయాలని కమిషనర్ ని కోరారు లేకుంటే ఇక్కడున్న ప్రజలను సమీకరించి భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు .ఈ సమస్యలన్నీటిపై కమిషనర్ స్పందిస్తూ తక్షణమే వీధిలైట్ల సమస్యను పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు పారిశుధ్యం కూడా సరిగ్గా ఉండే విధంగా చర్యలు తీసుకుంటారని తెలిపారు మిగతా సమస్యలన్నీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని అన్నారు ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ వాసులు భాస్కర్. రాజు. చాంద్ బై. నాగమణి. వెంకట్ .శ్వేత .పుష్ప . భారతి తదితరులు పాల్గొన్నారు..

# నవక్రాంతి ఉత్పత్తిదారుల సంస్థ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం



**కమలాపూర్, అక్టోబర్ 28 అక్షిత ప్రతినిధి:**

కమలాపూర్ మండల కేంద్రంలోని సోమవారం రోజున వంగపల్లి మరియు పంగిడిపల్లి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ వారి ఆర్థిక సహకారంతో కేవీకే - నవక్రాంతి ఉత్పత్తి దారుల సంస్థ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వయించడం జరిగింది బిసిఐ ప్రాజెక్ట్ సిబ్బంది ఈరబోయిన సతీష్, కంచం అనిల్ మాట్లాడుతూ అత్యంత విషపూరితమైన పురుగు మందులు ( హెచ్ హెచ్ పి ) మనుషుల ఆరోగ్యానికి, పర్యావరణానికి అత్యధిక హాని కలిగిస్తాయని మనుషుల ఆరోగ్యానికి దీర్ఘకాలంలో కాన్సర్, జన్యులపైన, హార్మోన్స్ పైన ప్రభావం చూపిస్తాయి, భావి తరాల పిల్లలలో కూడా శారీరక మానసిక వైకల్యాన్ని కలిగిస్తాయి. రైతులు అర్థం చేసుకొని వాటిని పూర్తిగా మానివేయాలని చెప్పడం జరిగినది, పర్యావరణం పై తీవ్రమైన ప్రతికూల ప్రభావాన్ని చూపి పక్షులు, జలచరాలు, మరియు జంతువులకు ముప్పు వాటిల్లుతుంది అని రైతులకు తెలపడం జరిగిందిఅనంతరం గ్రామ రైతులతో కలిసి ర్యాలీ చేస్తూ నినాదాలు "రైతు అన్న మేలుకో- ఆరోగ్యాన్ని కాపాడుకో" వాడుదాం వాడుదాం -సేంద్రీయ ఎరువులను వాడాలి అంటూ నినాదాలు పలకడం జరిగింది ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ మల్లేష్ బీసీఐ క్షేత్ర సిబ్బంది కంచం అనిల్, ఈరాబోయినా సతీష్, రఘు, రాకేష్ వెంకటేష్ రమేష్ , మరియు గ్రామ పంగిడిపల్లి, వంగపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మట్టి తిప్పర్లను పట్టుకున్న పోలీసులు

**చేర్యాల అక్టోబర్ 28 అక్షిత ప్రతినిధి:**

చేర్యాల పోలీస్ స్టేషన్ పరిధిలోని కడవేర్గు గ్రామ శివారులో సోమవారం చెరువులో నుండి నల్ల మట్టిని ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమ రవాణా చేస్తున్న ఆరుట్ల బాబు, కడవెర్గు, రేపాక వెంకటేష్, కొండపాక, తూర్పాటి రాజు, కొండపాక కు చెందిన ముగ్గురు కలిసి %ూ08ఖఇు-2715, ూ12ఖఇు%-3888, రెండు టిప్పర్లు, వన్ హిటాచి వాహనాలలో అక్రమంగా మట్టిని తరలించి వ్యాపారం చేయుచున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, చేర్యాల పోలీసులు వెళ్లి పట్టుకున్నారు. వారిపై చేర్యాల పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ పోలీస్ అధికారులు, చేర్యాల ఎస్ఐ మాట్లాడుతూ జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన నిల్వ ఉంచిన, మట్టి తవ్వి అక్రమ రవాణా చేసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన కోరం రజిత వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికివస్తుండగా రోడ్డు ప్రమాదంలో రెండు కాళ్లు విరిగి హైదరాబాద్ కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా ఆపదలో ఉన్న వారికి నేనున్నాను అంటూ కష్టాలలో ఉన్న వారికి తన వంతు ఆర్థిక సాయం అందజేయాలన్న దృఢ సంకల్పంతో నిరుపేద కుటుంబానికి చెందిన రజితకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఎస్ఆర్ ఆర్ ఫౌండేషన్ ద్వారా 21000 రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేసి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఛైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రజిత తొందరగా కోలుకోవాలని, నేను సంపాదించిన ఆస్తిలో ఆపదలో ఉన్న నిరుపేదలకు సహాయం చేయడం ఆనందంగా ఉందని అన్నారు.



# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ రామన్నపేటలో నిర్మించోద్దని ధర్నా

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ నిర్మించొద్దని బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ప్రజల ఆరోగ్యాన్ని దెబ్బతీసే కాలుష్యకారక సిమెంటు ఫ్యాక్టరీని నిర్మించొద్దని డిమాండ్ చేశారు. సిమెంట్ ఫ్యాక్టరీని రద్దు చేయకుంటే ఎంపీ, ఎమ్మెల్యేలు, మంత్రుల ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ



సమావేశంలో బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, ధర్మసమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ నల్ల నరేందర్, బీజేవైఎం నాయకులు అక్కినపల్లి సైదులు,బీసీ యువజన సంఘం జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం యాదవ్, మాదం లింగస్వామి, డీఎస్పీ మండల అధ్యక్షుడు అశోక్, నకిరేకంటి నరేందర్, బర్ల దిలీప్, మేడి మల్లేష్, మహేష్, మంజుల, రమాదేవి, ఉదయ్ శ్రీ, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలి

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలి

## బిసి కుల గణన పకడ్బందిగా నిర్వహించాలి..

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట అక్షిత బ్యూరో**

ప్రజావాణి లో వచ్చే ప్రతి అర్జీ ని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేచించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమం లో పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లు వెంటనే పరిష్కరించాలని ఆయా శాఖ అధికారులకు సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిరంతరం మండలాల ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని రైతులకి ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యం ని తరలించాలని సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపడుతున్న బిసి కుల గణన ని జిల్లాలో పకడ్బ%శీ%దిగా నిర్వహించేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని తహసీల్దార్ లకి, ఎంపీడీఓ లకు వీడియో కాన్ఫిరెన్స్ ద్వారా సూచించారు. జిల్లా నుండి అధికారులు మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రానికి శిక్షణ కొరకు వెళ్లినారని వారికి శిక్షణ పూర్తి అయి వచ్చేలోపు మండలాల నుండి కుల గణన కి అవసరమయ్యే ఎన్యూమరేటర్ల జాబితాను సిద్ధం చేసి పంపించాలని వారికి జిల్లాలో శిక్షణ తరగతులు నిర్వహించాలని తెలిపారు.150 గృహలకు ఒక బృందం సర్వే చేయాలని ఎ ఒక ఇంటిని వదిలిపెట్టకుండా వివరాలు సేకరించాలని తెలిపారు.ప్రజావాణి లో భూ సమస్య లపై 32 దరఖాస్తులు,డి డబ్ల్యూ ఓ 13,డి. ఆర్. డి. ఓ 8, డి పి ఓ 4, ఇతర శాఖలకు సంబంధించి 17, మొత్తం 74 దరఖాస్తు లు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ అప్పారావు,డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి డబ్ల్యూ ఓ నరసింహారావు ,సంక్షేమ అధికారులు శంకర్, లత, బి. సి. వెల్ఫేర్ అధికారి అనసూర్య, డిసిఓ పద్మజ, డిపిఓ నారాయణ రెడ్డి, కలెక్టరేట్ పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, కలెక్టరేట్ సూపరిండెంట్స్ పద్మరావు, శ్రీలత వివిధ శాఖల అధికారులు, ఆర్జిదారులు తదితరులు పాల్గొన్నారు.

# జనార్ధన్ మృతి పట్ల సీపీఐ నాయకుల నివాళులు



**చేర్యాల అక్టోబర్ 28 అక్షిత ప్రతినిధి:**

తెలంగాణ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, సీపీఐ జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు, జనగామ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మంగళంపల్లి జనార్ధన్ (70) గుండెపోటుతో ఆదివారం ఆకస్మికంగా మృతి చెందారు. వారి మృతి పట్ల సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యవర్గ సభ్యులు అందే అశోక్ సోమవారం జనగామ జిల్లా కేంద్రంలోని జనార్ధన్ నివాసంలో మృత దేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐలో చేరి కమ్యూనిస్టు నాయకుడిగా పీడిత ప్రజల పక్షాన ఎర్ర జెండా పోరాటాలు నిర్వహించారని, జనగామ జిల్లా, నియోజకవర్గానికి అనేక సేవలందించిన గొప్ప కమ్యూనిస్టు నాయకుడు కామ్రేడ్ జనార్ధన్ అని కొనియాడారు. వారి మృతి కార్మిక ఉద్యమాలకు తీరనిలోటని, తీవ్ర దిగ్భ్రాంతి ని వ్యక్తం చేస్తూ ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఈరి భూమయ్య, కొమురవెల్లి, ధూల్మిట్ట మండల కార్యదర్శులు కుడిక్యాల బాల్ మోహన్, వలబోజు నర్సింహ చారి, సురేందర్, రాజు, మల్లేశం, రాజిరెడ్డి, ఎల్లయ్య తదితరులు ఉన్నారు.

# మల్లారెడ్డి యూనివర్సిటీలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు..




**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం మల్లారెడ్డి యూనివర్సిటీలో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు.సాంకేతిక పరిజ్ఞానంతోపాటు, విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు మాల్లారెడ్డి యూనివర్సిటీ వ్యవస్థాపకుడు చామకూర మాల్లారెడ్డి అన్నారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వ విద్యాల యంలో చేరిన ప్రథమ సంవచ్చరం విద్యార్థులకు గుర్తింపు కార్డులో ఐసీఐసీఐ బ్యాంక్ చిప్ ను అమర్చడం ద్వారా గ్రంథాలయ సదుపాయంతోపాటు హాస్టల్ విద్యార్థి హాజరు ఆటోమేటిక్ గా నమోదు చేస్తున్నామన్నారు,వైస్ ఛాన్సులర్ వి ఎస్ కె రెడ్డి మాట్లాడుతూ గుర్తింపు కార్డు బహుళ ప్రయోజన కారిగా ఉండేలా విశ్వవిద్యాలయం మరియు ఐసీఐసీఐ బ్యాంక్ సంయుక్తంగా అభివృద్ధి చేశామన్నారు,ఎఫ్ ఐ డి సాంకేతిక పరిజ్ఞానంతో పనిచేసే డెబిట్ కార్డు ద్వారా ఐదు లక్ష్యల వరకు లావాదేవీలు.జరుపవచ్చన్నారు,డెబిట్ కార్డును కళాశాల ఐడి కార్డుగా ఉపయోగించే సౌకర్యం ఉందని,కేవలం డిజిటల్ లావాదేవీలు జరిపే సౌకర్యం ఉందన్నారు.మొదటి విడతగా 4000 మంది విద్యార్థులకు అందజేస్తున్నామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఐసీఐసీఐ బ్యాంక్ జోనల్ హెడ్ రాహుల్, విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య ఆంజనేయులు,డాక్టర్ సుజిత్,డీన్ ధనుంజయ చారి,ప్రథమ సంవచ్చరం విద్యార్థులు పాల్గొన్నారు..



# వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ శ్వేత



**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

మండల పరిధిలోని అయినాపూర్ గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసి చైర్మన్ నల్లనాగుల శ్వేత ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పండించిన ధాన్యాన్ని రైతులు దళారులకు అమ్ముకొని మోసపోవద్దని, ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే అమ్ముకోవాలని, ఈ సీజన్ నుండే ప్రభుత్వం సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తుందని రైతులందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మేరు కృష్ణ, తాజా మాజీ సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, ఏఎంసి డైరెక్టర్ వంగ కృష్ణ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని నరసింహులు, ఏపీఎం శ్రీనివాస్ రెడ్డి, సీసీ కనకయ్య, మరియు ఆక్కెం మల్లయ్య, దండు రవి, తేలు నరసింహులు, మెత్కు కృష్ణ, దండు ఎల్లయ్య, తదితర నాయకులు, రైతులు, హమాలీలు, పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవి కృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఖమ్మం అమరవీరుల స్తూపం వద్ద మీడియా సమావేశంలో కృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల వెంటనే అమలు చేయకపోతే ఆందోళన సిద్ధమవుతామన్నారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో ఉద్యమకారులకు కొన్ని హామీలను ప్రవేశపెట్టింది.ప్రతి ఉద్యమకారుడుకి 250 చదరపు గజాల స్థలాన్ని ఇస్తానని అమరవీరుల కుటుంబాలను ఆదుకుంటామని అమరవీరుల కుటుంబాలకు 25 వేల రూపాయల పెన్షన్ హామీలు ఇచ్చారు.ఆ మాటను నిలబెట్టుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారు. ఇప్పుడు కూడా ఆరు గ్యారెంటీల పథకంలో తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల స్థలాన్ని ఇస్తానని వాగ్దానం చేశారు. మాకు సోనియా గాంధీ మీద అపారమైన విశ్వాసం నమ్మకం ఉన్నది. సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్ బచ్చల పద్మాచారి రాచమల్ల ఉమా యాదవ్ లింగన్న బోయిన సతీష్ రెడ్డబోయిన వరలక్ష్మి ఎస్ డి బురాన్ శ్రీనివాస్ నాయక్ ఆసిఫ్ పెళ్లూరు విజయకుమార్ వసీం నవీన్ కామని అనంతలక్ష్మి స్వరూప ధనలక్ష్మి యాక లక్ష్మి జయ తదితరులు పాల్గొన్నారు.



# మోతె పోలీస్ స్టేషన్లో తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ





**లక్ష్యంతో పని చేయాలి, సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలి**

**బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి**

**ప్రణాళికతో ముందుకు వెళ్లాలి**

**జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్**

**సూర్యాపేట అక్షిత బ్యూరో**

సోమవారం మోతే మండల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేయడానికి విచ్చేసిన. జిల్లా ఎస్పీ కి .డిఎస్పి శ్రీధర్ రెడ్డి, సిఐ రామకృష్ణరెడ్డి, స్వాగతం పలికారు, గౌరవ వందనం స్వీకరించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ సిబ్బంది యొక్క పోలీస్ పరేడ్ ను, సిబ్బంది టర్న్ ఔట్ ను, పోలీస్ సిబ్బంది కిట్టు ను పరిశీలించారు. కేసుల్లో ఉన్న వాహనాలను తనిఖీ చేశారు. అనంతరం పోలీస్ స్టేషన్ లోని పరిసరాలను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ అవరణంలో మొక్కలు నాటారు. పోలీస్ స్టేషన్ డైరీ, రిషప్షెన్ రిజిష్టర్ ని తనిఖీ చేసి మండల పరిధిలో తరచుగా నమోదవుతున్న నేరాలు పిర్యాదుల తీరుతెన్నులు కేసుల స్థితిగతులు మొదలగు అంశాలను పరిశీలించారు. నాణ్యమైన వేగవంతమైన దర్యాప్తు చేయాలని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. గ్రామ రిజిస్టర్లు, హిస్టరీ షీట్స్, రౌడీ షీట్స్, సస్పెక్ట్ షీట్స్, పెండింగ్ కేసు ఫైల్స్, కోర్టు డ్యూటీ విధులను, రిసెప్షన్ విధులు బ్లూ కొట్ విధులు, పెట్రో కార్ విధులు, కేసుల అంతర్జాల నమోదు,సి సి టి ఎన్ యస్ సిస్టం, సి సి కెమెరాల పని తీరు, సెక్షన్ విధులు, ఎస్ హెచ్ ఓ ,విధులు, పోలీసు పని విభాగాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ సేవలు పౌరులకు వేగంగా అందించాలి. ఫిర్యాదులపై వేగంగా స్పందించి ఎప్పటికప్పుడు పరిశీలన చేయాలని కేసులు పెండింగ్ ఉండకుండా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి తెలిపినారు, ఒక టీం గా పనిచేస్తూ లక్ష్యంతో ముందుకెళ్తే అనుకున్న విజయాలను సాధించవచ్చు అని ఎస్పీ కోరినారు. గ్రామాలలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని కమ్యూనిటీ కార్యక్రమాల ద్వారా సామాజిక రుగ్మతలు, అసాంఘిక చర్యలు లాంటి అంశాలపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు బెట్టింగులు, జూదం లాంటివి లేకుండా చూడాలని కోరినారు. సమస్యాత్మక ప్రాంతాలను తరచు సందర్శిస్తూ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని నేర నివారణలో ముందుకు సాగాలని ప్రజలను భాగస్వామ్యం చేస్తూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించాలని అలాగే రోడ్డు భద్రతా చర్యలను తీసుకుంటూ రోడ్డు ప్రమాద మరణాలను తగ్గించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కోదాడ సబ్ డివిజనల్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవులు మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, మోతే పోలీస్ స్టేషన్ ఎస్ఐ యాదవెందర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి చింతనిప్పు కృష్ణ చైతన్య జన్మదిన శుభాకాంక్షలు

**-అన్న క్యాంటీన్ ద్వారా 500 మందికి అన్నదానం**



**ఖమ్మం/ అక్షిత బ్యూరో :**

తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వాటర్స్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చింతనిప్పు కృష్ణ చైతన్య పుష్పగుచ్ఛం అందించి ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా కృష్ణ చైతన్య ఖమ్మం నగరంలోని కాల్వొడ్డులో అన్న క్యాంటీన్ ద్వారా సుమారు 500 మంది పేదలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మద్ది కిషోర్ రెడ్డి బొజెడ్ల రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వర్గ సామాజిక జమిలి ఉద్యమాలే ఓంకార్‌కు ఘన నివాళి..

**ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు కామ్రేడ్ యార్లగడ్డ రాంబాబు**

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**

సమ సమాజ స్థాపనకు మార్క్సిజమే ఏకైక మార్గమని, వర్గ సామాజిక పోరాటాల నిర్మాణమే కామ్రేడ్ ఓంకార్ గారికి ఇచ్చే ఘన నివాళులు అని ఎంసిపిఐ(యు) గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సభ్యులు అన్నారు. ఆదివారం రోజు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) వ్యవస్థాపకులు అమరజీవి కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ 16వ వర్ధంతి పక్షోత్సవాల సందర్భంగా ముజఫర్ అహ్మద్ నగర్ లో జరిగిన ఓంకార్ గారి 16 కార్యక్రమానికి హాజరై ఆయన ముందుగా ఓంకార్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడుతూ.. కామ్రేడ్ ఓంకార్ 16వ వర్ధంతి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా అక్టోబర్ 17 నుంచి 31 వరకు ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం, అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై సభలు సదస్సులు జరుగుతున్న సందర్భంగా ఈరోజు ముజఫర్ అహ్మద్ నగర్ లో ఓంకార్ గారి వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుతున్నామని తెలియజేశారు. ప్రస్తుత రాజకీయాలలో అవినీతి అక్రమాలు ప్రలోబాలు రాజ్యమేలుతున్నాయని నీతి నిజాయితీ విలువలు కనుమరుగై ప్రజలకు చెందాల్సిన సంపద పెట్టుబడుదారులు పాలకులు మమేకమై దోచుకు తింటున్నారని ప్రశ్నించే గొంతుకలను అణిచివేస్తున్నారని ఇలాంటి పరిస్థితులలో విలువలతో కూడిన ప్రజా జీవితాన్ని గడిపి కష్టజీవులకు కావలసిన అవసరాలైన భూమి భుక్తి ఉపాధి విద్యా వైద్యం తదితర సౌకర్యాలు కల్పించడం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని ఓంకార్ ఆదర్శాలను ఆశయాలను పునికి పుచ్చుకొని దోపిడిదారులైన పెట్టుబడిదారులకు భూస్వాములకు వారికి అండగా నిలిచే పాలకులకు వ్యతిరేకంగా వర్గ సామాజిక ఉద్యమాలను నెలకొల్పాలని వర్గ సామాజిక ఉద్యమాల బలోపేతమే కామ్రేడ్ ఓంకార్ గారికి అర్పించే ఘనమైన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తుడుం అనిల్ కుమార్ ఎం రాములు, ఎం రాజు ,రవీందర్ రెడ్డి, అంగడి పుష్ప, తుడుం పుష్పలత, ఇందిరా, శివాని, సుల్తానా బేగం రజియా బేగం, శ్రీలత,చెన్నమ్మ , సుజాత, విజయ చందర్, వీరమని, తదితరులు పాల్గొన్నారు.



# ప్రమాదవశాత్తుగా గీతా కార్మికుడు మృతి

**కొమురవెల్లి అక్షిత న్యూస్: సిద్దిపేట**

జిల్లా కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ గ్రామానికి చెందిన బుడిగే కిష్టయ్య గౌడ్ సోమవారం ప్రమాద వశాత్తు గా మోకు జారీ తాటి చెట్టు పై నుండి కింద పడి అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ సందర్భంగా తెలంగాణ కలుగీత కార్మిక సంఘం సిద్దిపేట జిల్లా కార్యదర్శి బండ కింది అరుణ్ కుమార్ మాట్లాడుతూ మరణించిన గీత కార్మికుని కుటుంబాన్ని ఎక్సు గ్రేషియా వెంటనే అందించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.



# శ్రీరామ్ నగర్ లో హాస్టల్స్ ను నిషేధించాలని కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం లో గల కొండాపూర్ డివిజన్ లోని శ్రీరాం నగర్ ఏ బ్లాక్ కాలనిలో హాస్టల్స్ ఏర్పాటు ను నిరసిస్తూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం రోజు కాలనిలో ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు శివకుమార్ మాట్లాడుతూ కమర్షియల్ హాస్టల్స్ ఏర్పాటు వల్ల కాలనిలో నివాసం ఉండే సాధారణ ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపించారు తాగడానికి నీరు సరిపోవడం లేదని, డ్రైనేజి సమస్య ఏర్పడుతుందని అన్నారు. హాస్టల్స్ లో ఉండే వారు రాత్రుల్లో తాగి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని, గొడవలు, దొంగ తనాలు జరుగుతున్నాయని, మత్తు పదార్థాలకు అలవాటు పాడి కాలనిలో న్యూసేన్స్ సృష్టిస్తున్నారని, జీ. హెచ్. ఎం. సి, పోలీసులకు పిర్యాదులు కూడా చేశామని అన్నారు. ట్రాఫిక్ సమస్య తో పాటు పార్కింగ్ సౌకర్యాలు లేకపోవడం తో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. హాస్టల్స్ ఏర్పాటు కు కాలనీ వాసులు తమ ఇండ్లను హాస్టల్స్ కు ఇవ్వొద్దని కాలనీ వాసులకు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమానికి సి బ్లాక్ అసోసియేషన్ సభ్యులు కూడా పూర్తి మద్దతు




నిస్తున్నట్లు తెలిపారు. హాస్టల్స్ వద్దు, రెసిడెన్షియల్ ముద్దు అని స్లొగన్స్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విజయ లక్ష్మి, వాణి, వరాలు, శ్రీదేవి, లక్ష్మి, మాదవి, కవిత, శ్రీదేవి, దేవిక, వర్కింగ్ ప్రెసిడెంట్ మేడిశెట్టి రాము, ప్రసాద్ రావు, శ్రీనివాస్, మల్లేష్, రమణ, చంద్రమౌళి, తిరుపతి, నర్సింహా రెడ్డి, రవి, భాస్కర్ రావు, అవుదేశ్ నారాయణ, బంగారెడ్డి, పాత్రుడు, ఈశ్వరయ్య, పుల్లయ్య, కృష్ణ మూర్తి, సంజీవ రెడ్డి, మల్లయ్య, నాగేశ్వర్ రావు, మూర్తి, మహేందర్ సింగ్, ఉన్ని, రఫీ, కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీలంక స్ఫూర్తితో ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిస్తాం

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

పెట్టుబడిదారీ ఇజం పతనం ఖాయమని, రానున్న కాలం కమ్యూనిస్టుల దేనని సిపిఐ(ఎం ) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డిపిలుపునిచ్చారు. సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఎన్ గార్డెన్ లో జరిగిన సిపిఎం పార్టీ జిల్లా మహాసభల ఆహ్వాన సంఘం సన్నహాగా సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం గోరంగా వైఫైల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతోపేద, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ధరల భారం ప్రజలపై పడకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రభుత్వ ఆహార సంస్థలో మొలుగుతున్న బియ్యం, గోధుమలు తదితర వస్తువులను పేదలకు ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. బ్లాక్ మార్కెట్ లో నిలువ ఉంచిన నిత్యవసర వస్తువులను వెలికి తీసి పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతోపేద, మధ్యతరగతి కలగకుండా చూడాలన్నారు. మూసి కాలువపై నివాసముంటున్న పేదలకు ప్రత్యామ్నాయం ఏర్పాటు చేసి వారికి ఇల్లు నిర్మించిన తర్వాత పేదల ఇండ్లను కూల్చివేయాలని సూచించారు. రైతు బంధు, రైతు రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కకు పెట్టి ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధిపై దృష్టిసారించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఐ(ఎం ) నిరంతరం కష్టజీవుల హక్కుల కోసం పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. సిపిఐ (ఎం ) పార్టీ గ్రామస్థాయి నుండి, ఆల్ ఇండియా స్థాయి వరకు మహాసభలు నిర్వహిస్తున్నామని ఈ మహాసభల సందర్భంగా లోపాలను సవరించుకొని భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించుకొని పార్టీ విస్తరణపైదృష్టిపెడుతున్నామన్నారు. ఈ మహాసభల విజయవంతం కై ప్రజలందరూ సహాయ సహకారాలు అందించాలని కోరారు. సిపిఐ(ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో సిపిఐ(ఎం) రాష్ట్రకార్యదర్శివర్గసభ్యురాలు మల్లు లక్ష్మి ,సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సి పి ఐ (ఎం ) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, నాగారపు పాండు, కోట గోపి, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు, మండల కార్యదర్శి లు తదితరులు పాల్గొన్నారు.




# డా.గుగ్గిళ్ళ దివ్యమూర్తికి సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ స్ఫూర్తి పురస్కారం వరించింది. ఈ అవార్డును డాక్టర్ దివ్యమూర్తి హైదరాబాదులోని త్యాగరాయ గానసభలో ఝాన్సీ లక్ష్మీబాయి వారసరాలు మరియు గుర్రం జాషువా వారసురాలు చేతుల మీదుగా అందుకున్నారు. తదనంతరం దివ్యమూర్తిని శాలువాతో సత్కరించారు. హెూప్స్ స్వచ్ఛంద సేవాసమితి సింధు ఆర్ట్స్ అకాడమీ వారి ఆధ్వర్యంలో దైద వెంకన్న అధ్యక్షతన భారత స్వాతంత్ర సమరయోధుడు భారత ప్రధమ హెూంమంత్రి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 149వ జయంతిని పురస్కరించుకొని ఈ పురస్కారాన్ని దివ్యమూర్తికి అందజేశారు ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 51 అవార్డులు వచ్చాయని 83 చోట్ల సన్మానం జరిగిందని డా. దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ అశోక రాణి హమీద్ ఖాన్ దైద అనిత తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 3 న సకల ఉద్యోగుల వన సమారాధన ను విజయవంతం చేయండి- పిఆర్టియు జిల్లా అధ్యక్షులు వైవి

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లాలో అన్ని శాఖలలో పనిచేస్తున్న సకల ఉద్యోగుల వన సమారాధన ను విజయవంతం చేయాలని కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉద్యోగులు ప్రతిరోజు వారి యొక్క విధులలో తీరిక లేకుండా సమయం గడుపుతున్న సందర్భంగా ఒక రోజు అందరూ ఉద్యోగులు సంతోషంగా ఆటలు పాటలతో సంతోషంగా గడపటానికి వన సమారాధన ఏర్పాటు చేయడం



జరిగిందని తెలిపారు. ఉద్యోగులందరూ వారి కుటుంబ సభ్యులతో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీరస్వామి పిఆర్టియు జిల్లా బాధ్యులు జయమ్మ శేఖర్ రత్న కుమార్ శోభన్ బాబు రాజశేఖర్ కూసుమంచి మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు ఆంజనేయులు తాళ్లూరి చంద్రశేఖర్ కెవి కృష్ణారావు జీవి రమణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకి ప్రాధాన్యం...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షత ప్రతినిధి:**

గ్రీవెన్స్ లో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించుకొని అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ... వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించాలని, లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ఈనాటి గ్రీవెన్స్ లో మొత్తం

### 38 దరఖాస్తు లు వచ్చాయి

అందులో కొన్నింటి వివరాలు... పాలకుర్తి మండలం లోని వల్మిడి గ్రామ మత్స్య కార్మిక కుటుంబానికి చెందిన గంట కవిత తన భర్త ప్రభాకర్ ప్రమాదవశాత్తూ మరణించాడని...తన భర్త వల్మిడిలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యత్వం కలిగి ఉన్నాడనీ, తన కుటుంబ పోషణ భారంగా మారడంతో ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఇన్సూరెన్స్ డబ్బులను ఇప్పించి, అదే సహకార సంఘంలో సభ్యత్వం ఇప్పించాలని కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. రాజవరం గ్రామం చిల్పూర్ మండలానికి చెందిన బైరగోని రాజేశ్వరి తన భర్త లక్ష్మయ్య 2020 వ సంవత్సరంలో మరణించాడని..తనకి వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ కి వినతి పత్రం ఇచ్చారు. శాతపురం గ్రామం పాలకుర్తి





మండలానికి చెందిన బైరెల్లి శ్రీను తన కుమార్తె లాస్య కి సాంఘిక సంక్షేమ హాస్టల్ పాలకుర్తి లో 7వ తరగతి చదవడానికి సీటు ఇప్పించాలని కలెక్టర్ కి కోరారు. వంగాలపల్లి గ్రామం చిల్పూర్ మండలానికి చెందిన వీరవరం రాజిరెడ్డి బిల్డింగ్ పర్మిషన్ టి ఎస్ బి పి ఏ ఎస్ ఎస్ ( తెలంగాణ స్టేట్ బిల్డింగ్ పర్మిషన్ అప్రూవల్ అండ్ సెల్ఫ్ సర్టిఫికేషన్ సిస్టం) కొరకు అప్లై చేసుకున్నారు. దానిని పరిశీలించి పర్మిషన్ ఇప్పించ వలసిందిగా కలెక్టర్ ని కోరారు. ఈ కార్యక్రమం లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యూనిట్ 2 సుశీల, ఆర్ డి ఓ లు వెంకన్న, కొమురయ్య,కలెక్టరెట్ ఏవో మన్సూరి వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# ఎంబాడి రవీందర్ మృతి బాధాకరం.. మాజీ ఎంపీ వినోద్ కుమార్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

మాజీ డిప్యూటీ మేయర్ ఎంబాడి రవీందర్ దశదినకర్మ కు హాజరై అతడి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ తాను మన మధ్యలో లేకపొవడం బాధాకరం అన్నారు. కార్యక్రమం లో మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్. కార్పొరేటర్ దిడ్డి కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ టి. రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# పెరటి కోళ్లతో అధిక లాభాలు

## షెడ్యూల్ కులాల రైతులకు పెరటి కోళ్ల పంపిణీ



**గరిడేపల్లి అక్షిత ప్రతినిధి.**

సోమవారం నాడు కేవీకే గడ్డిపల్లిలో ఐసిఏఆర్ అటారీ, హైదరాబాద్ వారి ఆర్థిక సహకారంతో షెడ్యూల్డ్ కులాల రైతులకు పెరటి కోళ్ళను (రాజశ్రీ) ఉచితంగా పంపిణీ చేసినట్టు కెవికె గృహ విజ్ఞాన శాస్త్రవేత్త తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ నిరుపేద షెడ్యూల్డ్ కులాల రైతులకు పెరటి కోళ్ల పెంపకం ద్వారా ఆర్థికముగా అభివృద్ధి సాధించవచ్చునని అన్నారు. భూమి లేని రైతులు ఈ పెరటి కోళ్ళను పెంచుకోవడం ద్వారా మంచి పోషకాహారం లభించడమే గాక గ్రుడ్ల ఉత్పత్తి, మాంసపు ఉత్పత్తిని సాధించడంతో పాటు సొంతంగా వాడుకోవడము మరియు వాటిని అమ్మడం ద్వారా ఆర్థికంగా ఎదగవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాస్త్రవేత్త సి. హెచ్ నరేష్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ ఉప ప్రణాళికలో భాగంగా ఎంపిక చేసిన రైతులకు ఈ పెరటి కోళ్ళను ఉచితంగా అందజేస్తున్నమని నాటు కోళ్ల లాగానే వీటిని పెంచుకోవచ్చునని



అధిక గుడ్లు, అధిక మాంసంను పొందవచ్చునని తెలిపారు. అలాగే డా. టి.మాధురి సేరికల్చర్, కోళ్ల పెంపకం ద్వారా మహిళలు, నిరుద్యోగులు ఉపాది పొందవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో కె వి కె ఆఫీసు సూపర్ఇండెంట్ ఉపేందర్, కట్టెల శ్రీను మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# పెరిగిన నిత్యావసరాల ధరలతో సామాన్యుని బ్రతుకు కుదేలు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

కూరగాయల ధరలు మండిపోతున్నాయి. టమాటా, బీరకాయ, ఉల్లి అంటూ దేని ధర చూసినా ఆకాశాన్ని తాకుతోంది. కూరగాయల ధరలు భారీగా పెరగడంతో సెప్టెంబర్ నెల రిటైల్ ద్రవ్యోల్బణం ఒక్కసారిగా పెరగగా. తొమ్మిది నెలల గరిష్ఠ స్థాయి 5.49 శాతానికి ఎగబాకింది. ఆ వివరాలు తెలుసుకుందాం. దేశంలో భారీ వర్షాలు, వరదల కారణంగా చాలా ప్రాంతాలు నీట మునిగాయి. వర్షాల కారణంగా కూరగాయల దిగుబడి భారీగా పడిపోయింది. సరఫరా అంతంత మాత్రంగానే ఉండడంతో కూరగాయల ధరలు ఒక్కసారిగా పెరిగాయి. ఈ ప్రభావం సామాన్య, మధ్య తరగతి కుటుంబాల ఆర్థిక ప్రణాళికను భారీగా దెబ్బతీస్తోంది. కూరగాయల ధరలు ప్రియం కావడంతో రిటైల్ ద్రవ్యోల్బణం గత సెప్టెంబర్ నెలలో భారీగా పెరిగింది. 5.49 శాతానికి ఎగబాకింది. గత తొమ్మిది నెలల్లో చూసుకుంటే ఇదే గరిష్ఠ స్థాయి కావడం గమనార్హం. 2023, డిసెంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.69 శాతం నమోదు కాగా.. ఆ తర్వాత ఆ స్థాయికి చేరడం ఇదే తొలిసారి. విజియోగ దారుని సూచి: ఆధారంగా రిటైల్ ద్రవ్యోల్బణాన్ని లెక్కిస్తారు. ప్రధానంగా నిత్యావసరాల ధరలు ప్రభావం చూపిస్తాయి. ప్రస్తుతం కూరగాయల ధరలు మండిపోతున్న క్రమంలో రిటైల్ ద్రవ్యోల్బణం భారీగా పెరిగి ంది. ఈ ఏడాది 2024 ఆగస్టు నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 3.65 శాతంగా ఉండగా.. సెప్టెంబర్ నెలలో అది 5.49 శాతానికి పెరగడం గమనార్హం. ఇక గత ఏడాది 2023, సెప్టెంబర్ నెలలో 5.02 శాతంగా ఉంది. ఏడాది వ్యవధిలో చూసుకుంటే ఆహార పదార్థాల ద్రవ్యోల్బణం 6.62 శాతం నుంచి 9.24 శాతానికి ఎగబాకింది. ఈ ఏడాది ఆగస్టు నెలలో ఆహార పదార్థాల ఇన్ఫ్లేషన్ 5.66 శాతంగా ఉంది.



ఇక సెప్టెంబర్ నెలలో టోకు ధరల సూచీ ఆధారిత ద్రవ్యోల్బణం

**హోల్ సేల్ ధరలు చూస్తే:**

1.84 శాతానికి పెరిగింది. ఇది ఆగస్టు నెలలో 1.31 శాతంగా ఉండగా.. అంతకు ముందు ఏడాది 2023, సెప్టెంబర్ నెలలో -0.07 శాతంగా ఉంది. అలాగే ఆహార పదార్థాల టోకు ద్రవ్యోల్బణం 3.11 శాతం నుంచి భారీగా పెరిగింది. 11.53 శాతానికి చేరింది. కూరగాయల ద్రవ్యోల్బణం రేటు ఏకంగా -.10.01 శాతం నుంచి 48.73 శాతానికి పెరగడం గమనార్హం. ఒక్కసారిగా కూరగాయల ధరలు ఆకాశాన్నంటాయని ఈ రకంగా కొనసాగితే సామాన్యుడి బ్రతుకు చిద్రంగా మారే పరిస్థితులు దాపురించాయి. కూరగాయలు ధరలు 100 రూపాయలు కిలో కు దగ్గర్లో ఉండగా ఉల్లిగడ్డ, ఎల్లిగడ్డ, అల్లం నూనె పరిస్థితి చెప్పనవసరం లేదు,ఇక తెలంగాణ పట్టణ ప్రాంతాల్లో మటన్ 1000 చేరువ లో ఉన్నది.

# ఘనంగా అయినాల గోవిందరావు పదవి విరమణ మహోత్సవం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

నేలకొండపల్లి మండలం యూపిఎస్ పాఠశాల సోషల్ స్టడీస్ స్కూల్ అసిస్టెంట్ అయినాల గోవిందరావు పదవి విరమణ మహోత్సవం నిన్న నేలకొండపల్లి మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన సభలో టియస్ యుటియఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి మాట్లాడుతూ పలు పాఠశాలల్లో పనిచేసి వేలాది మంది విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దారని క్రమశిక్షణతో విధులు నిర్వహించారని వీరి సేవలు శ్లాఘనీయమని వీరిని ఆదర్శంగా తీసుకుని పనిచేసి విద్యారంగ బలోపేతానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఉద్యోగుల పదవీ విరమణ ప్రయోజనాలు దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉంచడం సరికాదని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగమల్లేశ్వరరావు పారుపల్లి నాగేశ్వరరావు ఎంఈఓ చలపతిరావు ఎంపీడీవో ఎర్రయ్య మాజీ ఎంఈఓ లు పురుషోత్తం యలమడుగు రవీందర్ వివిధ సంఘాల ఉపాధ్యాయులు కుటుంబ సభ్యులు స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రత్నకుమారి యూపిఎస్ అనాసాగరం పాఠశాల ఉపాధ్యాయులు సత్యనారాయణ టి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

# బోయిన వేణు స్వామి ఆధ్వర్యంలో పొంగులేటి జన్మదిన వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం రాయగూడెం గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా బీసీ సెల్ వైస్ చైర్మన్ బోయిన వేణు స్వామి నంబూరు నరేష్ స్వామి ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం అయ్యప్ప స్వాములకు అరటికాయలు స్వీట్లు అందించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప మల దారులు తీగ శ్రీను దేగల వేణు నాగబ్రహ్మం బోయిన మధు ఎన్నబోయిన బ్రహ్మయ్య తోట రాంబ్రహం ఉపేందర్ వెంకటేష్ రాంబ్రహ్మం హనుమంతు రామారావు మనోనర్ రవి వెంకటేశ్వర్లు కిరణ్ స్వామి గోపి గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి :కలెక్టర్ క్రాంతి వల్లూరు

సంగారెడ్డి అక్టోబర్ 28 అక్షిత బ్యూరో:
ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ క్రాంతి వల్లూరు అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 66 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డి ఆర్ ఓ పద్మజ రాణి లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లక్ష్యాలను అధిగమించాలి

## కలెక్టర్ నారాయణ రెడ్డి



**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

ప్రభుత్వం వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాల కింద ఆయా శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలను నూటికి నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ్ రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ వివిధ అంశాలపై జిల్లా అధికారులతో సమీక్షిస్తూ జిల్లా అధికారులు మండల ప్రత్యేక అధికారులుగా మండలాలలో ధాన్యం కొనుగోలు, పత్తి కోనుగోళ్ళను వేగవంతం చేయాలన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, పెండింగ్లో ఉంచవద్దని తెలిపారు. ఆయా శాఖలకు ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని నూటికి నూరు శాతం పూర్తిచేయాలని, ఒకవేళ ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. మహిళా శక్తి, ఉపాధి హామీ, ఆయిల్ ఫామ్ తోటల పెంపకం వంటి వాటిపట్ల ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలన్నారు .ఎప్పటి ఫైళ్లు అప్పుడే పరిష్కరించాలని, ఏ దశలోనూ జాప్యం చేయవద్దని, ఫైళ్ల పరిష్కారంలో పారదర్శకత ఉండాలని చెప్పారు. దరఖాస్తుల పరిష్కారాన్ని దరఖాస్తుదారులకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఎస్సీ ,ఎస్టీ, బీసీ ,మైనార్టీ సంచార జాతుల సామాజిక, రాజకీయ, ఆర్థిక విశ్లేషణలో భాగంగా నవంబర్ 4 న బిసి కమిషన్ జిల్లాకు రానున్నదని, బీసీ కమిషన్ బృందం ఆరోజు ఉదయం 10 గంటలనుండి మధ్యాహ్నం 2 గంటల వరకు నల్గొండ ,సూర్యాపేట జిల్లాలకు సంబంధించి అలాగే అదే రోజు సాయంత్రం యాదాద్రి భువనగిరి జిల్లాకు సంబంధించి వివిధ సామాజిక వర్గాల వారు, ప్రజా ప్రతినిధులతో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టనున్నట్లు తెలిపారు. తిరిమలగిరి సాగర్లో చేపట్టిన భూ సమస్యల పరిష్కార ప్రత్యేక ప్రాజెక్టు కింద ఇదివరకే నిర్దేశించిన లక్ష్యం ప్రకారం సర్వే, రికార్డుల పనులు పూర్తి చేయాలని ఆయన పునరుద్ఘాటించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా అధికారులు ప్రజావాణి లో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కాగా ఈ సోమవారం మొత్తం( 53) ఫిర్యాదులు రాగా ,అందులో రెవిన్యూ కు సంబంధించి ( 26 )ఇతర శాఖలకు సంబంధించి ( 27) ఉన్నాయి.

# ఎస్సీ వర్గీకరణ కమిటీ జిల్లా కన్వీనర్‌గా కడారి కుమార్ ఏకగ్రీవ ఎన్నిక



**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ నగరంలోని కరీమా బాద్ ప్రాంతానికి చెందిన కడారి కుమార్ కు ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బండి అశోక్ అధ్యక్షతన ఓ హెూటల్ లో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం సమితి ముందుకు సాగాలని వర్గీకరణ పై పలువురు ప్రసంగించారు అనంతరం ఎస్సీ వర్గీకరణ జిల్లా కమిటీలు వేశారు. అనంతరం తనను ఏకగ్రీవంగా ఎన్నుకోన్నారాన్నారు కో కన్వీనర్లుగా సాధు నర్సింగరావు ఉసిల్ల దయాకర్ మా యొక్క ఎన్నికను వమ్ము చేయకుండా కర్తవ్యానికి పనిచేస్తానని నా ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేస్తానన్నారు. ఈ పదవి రావడానికి సహకరించిన బండి అశోక్ , దండు మోహన్, సాకీ సంతోష్, ప్రొఫెసర్ ఎర్రగట్టు స్వామి, రౌతు రమేష్ లకు కడారి కుమార్ కృతజ్ఞతలుతెలియజేశారు కడారి కుమార్ కు నరిగే లక్ష్మణ్ బొమ్మల అంబేద్కర్ పలువురి అభినందనలు తెలిపారు.

# క్రీడా మైదానం ఆక్రమణ

## వారిపై చర్యలు తీసుకోవాలి

## సబ్ కలెక్టర్ నారాయణ్అమిత్ కు గ్రామస్తుల ఫిర్యాదు

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

త్రిపురారం మండలం బొర్రాయపాలెం రెవెన్యూ గ్రామ పరిధిలోని అల్వాల్ పాడు గ్రామపంచాయతీ సర్వే నెంబర్ 271 లోని భూమిలో నిర్మించిన క్రీడా మైదానాన్ని ఆక్రమించుకున్న వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు చెవుల రామయ్య గుడిపాటి వల్లయ్య, చిన్న మట్టయ్య, రావుల కోటయ్య, .చంద్రయ్య, పెద్ద వెంకన్న, రమావత్ సైదా, బొలిగుర్ల సైదులు, ఎల్ఇస్లావత్ హోథిరాం, రావుల సైదమ్మలు సోమవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంఈగా వారు విలేఖలతో మాట్లాడుతూ గత 45 సంవత్సరాలు నుండి అల్వాలపాడు గ్రామ పరిధిలో గల సర్వే నెంబర్ 271 లో గల భూమిని తుంగపాడు వాగు ఒడ్డు భూమిని స్మశానవాటికగా వాడుకుంటున్నామని, అదే భూమి పరిధిలో ప్రైమరీ స్కూల్ గంగాభవాని దేవాలయం ఉన్నదని తెలిపారు. స్కూల్ పిల్లలకు ఇబ్బందులు అవుతున్న కారణంగా మిర్యాలగూడ మండల పరిధిలో గల ప్రభుత్వ భూమిని అప్పటి మిర్యాలగూడ ఆర్డీఓ, తహసిల్దార్లు స్మశాన వాటికకు కావలసిన భూమిని ఇవ్వడం జరిగిందన్నారు. ఆ భూమిలో స్మశాన వాటికను గ్రామస్తులు నిర్మించుకున్నారని తెలిపారు. సర్వేనెంబర్ 271 తుంగపాడు వాగు ఒడ్డున ఉన్న భూమిని అప్పటి అధికారుల సమక్షంలో అప్పటి గ్రామ సర్పంచ్ చెవుల రామయ్యయాదవ్ క్రీడా మైదానం నిర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. క్రీడా మైదానం సమీప రైతుకె గుడిపాటి శ్రీను భార్య గుడిపాటి నారాయణమ్మ పేరు మీద ఉన్న ఎకరం 1-10 గుంటల భూమి పాస్ పుస్తకం ఉండగా అధికారుల సహాయంతో ఎకరం 1-30 గుంటలుగా ఫోర్జరీ చేస్తుం అదనంగా 15 గుంటల భూమిని పాస్ పుస్తకంలో నమోదు చేయించుకోవడం జరిగిందని, క్రీడా మైదానం దున్ని సాగు చేయడానికి ప్రయత్నం చేయగా గ్రామస్తులందరు అడ్డుకున్నామన్నారు. అడ్డుకున్నందుకు గ్రామ సర్పంచ్ మీద గుడిపాటి నారాయణమ్మ కేసు పెట్టించారని, సమస్యను త్రిపురారం మండల తహసిల్దార్ కు విన్నవించగా సర్వేయర్, ఆర్ఐలను అల్వాల్ పాడు గ్రామానికి పంపించగా వారిని నారాయణమ్మ అడ్డుకోవడం జరిగిందని వివరించారు. విచారణ జరిపి క్రీడా మైదానం ఆక్రమందారులను తొలగించి, న్యాయం చేయాలని గ్రామస్తులు సబ్ కలెక్టర్ కు సమర్పించిన వినతి పత్రంలో కోరారు. పరిశీలించి న్యాయం చేస్తానని సబ్ కలెక్టర్ హామీ ఇచ్చారు.

